# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 23-11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:302 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## అలా చేస్తే నిధులివ్వను

ఎన్సీపీ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధికి నిధుల కొరత లేకుండా చూస్తానని మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బారామతిలో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను తిరస్కరిస్తే నిధుల కేటాయింపు విషయంలో తానూ అదే విధంగా వ్యవహరిస్తానని వ్యాఖ్యానించారు.

### తెలంగాణ ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని

# సహించలేరు

### అందెశ్రీ సంతాప సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- కవురు, కళాకారులు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్న ముఖ్యమంత్రి
- తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో అంతటి చైతన్యవంతులు: రేవంత్ రెడ్డి
- తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారు
- 'జయజయహే తెలంగాణ' వంటి అద్భుతమైన గేయాన్ని రచించారు



హైదరాబాద్,నవంబర్22,(నిజం చెపుతాం)
తెలంగాణ ప్రజలు చూడటానికి ఎంత అమాయకంగా కనిపిస్తారో, అంతటి చైతన్యవంతులని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన ప్రముఖ రచయిత అందెశ్రీ సంతాప సభలో ఆయన ప్రసంగిస్తూ, తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. వారిచ్చిన స్ఫూర్తితోనే తెలంగాణ కల సాకారమైందని ఆయన అన్నారు.అందెశ్రీ ఎన్నడూ బడికి వెళ్ళకపోయినా 'జయజయహే తెలంగాణ' వంటి అద్భుతమైన గేయాన్ని రచించారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.తెలంగాణ ఉద్యమం సమయంలో అందెశ్రీ పాట లేని సభ ఒక్కటి కూడా జరగలేదని ఆయన అన్నారు.గతంలో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారిని విస్మరించే ప్రయత్నం జరిగిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు.



## పంచాయతీ ఎన్నికలకు

# లైన్ క్లియర్

- గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వ జీవో
- శాతానికి మించకుండా రిజర్వేషన్లు ఖరారు
- రొటేషన్ పద్ధతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లు
- 100 శాతం ఎస్టీ జనాభా ఉన్న గ్రామాల్లో అన్ని స్థానాలు వారికే

హైదరాబాద్,నవంబర్22,(నిజం చెపుతాం)
రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. సర్పంచ్‌లు, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ల విధివిధానాలను ఖరారు చేస్తూ కీలకమైన జీవోను విడుదల చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఉండేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ప్రభుత్వం జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లను రొటేషన్ పద్ధతిలో అమలు చేయనున్నారు. ఈ పద్ధతి ద్వారా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.




### డాలర్ ధాటికి రూపాయి

# విలవిల

- 89.66 వద్ద ముగిసిన ఫారెక్స్ ట్రేడింగ్
- మూడేళ్లలో ఎన్నడూ లేనంతగా ఒక్కరోజే 98 పైసల నష్టం
- అంతర్జాతీయ, దేశీయ పరిణామాలతో భారీ ఒత్తిడి

నవంబర్22,(నిజం చెపుతాం)
భారత కరెన్సీ రూపాయి చారిత్రక కనిష్ఠానికి పడిపోయింది. శుక్రవారం ఫారెక్స్ ట్రేడింగ్‌లో అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఏకంగా 98 పైసలు నష్టపోయి రూ. 89.66 వద్ద ముగిసింది. రూపాయి విలువ 89 మార్క్‌ను దాటడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.



### టీజీఎస్‌ఆర్టీసీ భారీ

# ప్రణాళిక

- కొత్తగా రెండు బస్ డిపోలు.. 39 చోట్ల బస్టాండ్ల విస్తరణ
- రూ. 209 కోట్లతో ఆర్టీసీ బస్టాండ్ల ఆధునికీకరణకు బృహత్ ప్రణాళిక
- రాష్ట్రవ్యాప్తంగా 39 ప్రాంతాల్లో అభివృద్ధి పనులు

హైదరాబాద్,నవంబర్22,(నిజం చెపుతాం)
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా కీలక అడుగులు వేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు ఏకంగా రూ. 209.44 కోట్ల భారీ బడ్జెట్‌తో బృహత్తర ప్రణాళికను సిద్ధం చేసింది.

## జీ20 వేదికగా ప్రధాని మోదీ

# 4 కీలక ప్రతిపాదనలు

- జీ20 సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగం
- సాంప్రదాయ విజ్ఞానం కోసం 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ' ఏర్పాటుకు సూచన
- ఆఫ్రికాలో 10 లక్షల మంది శిక్షకుల తయారీకి ప్రత్యేక కార్యక్రమం
- డ్రగ్స్-టెర్రర్ నెట్‌వర్క్‌పై ఉమ్మడి పోరుకు ప్రపంచ దేశాలకు పిలుపు




న్యూఢిల్లీ,నవంబర్22,(నిజం చెపుతాం)
దక్షిణాఫ్రికాలోని జొహాన్నెస్‌బర్గ్‌లో శనివారం ప్రారంభమైన జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించారు. ప్రారంభ సెషన్‌లో ప్రసంగించిన ఆయన.. ప్రపంచ అభివృద్ధి ప్రమాణాలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. సమ్మిళిత, సుస్థిర వృద్ధి లక్ష్యంగా పలు కీలకమైన, వినూత్నమైన నాలుగు కార్యక్రమాలను ప్రతిపాదించారు.

# సత్యసాయి సేవలు చిరస్మరణీయం

- పుట్టపర్తిలో సత్యసాయి శత జయంతి వేడుకలు
- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- బాబా బోధనలు ప్రపంచ శాంతికి దోహదపడతాయన్న సీఎం చంద్రబాబు



అమరావతి,నవంబర్22,(నిజం చెపుతాం)
శ్రీ సత్యసాయి బాబా నిరంతరం బోధించిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ వంటి మార్గాలు అనుసరణీయమని, లోక కల్యాణం కోసమే ఆయన పాటుపడ్డారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుతో కలిసి ఆమె సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అంతకుముందు విమానాశ్రయంలో రాష్ట్రపతికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు.ఈ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. "సత్యసాయి జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా భాగ్యం. 'మానవ సేవే మాధవ సేవ' అని నమ్మిన మహానుభావుల్లో ఆయన అగ్రగణ్యులు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ జాతి నిర్మాణం కోసం విశేష కృషి చేస్తోంది. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశం కోసం పనిచేయాలి"అని పిలుపునిచ్చారు. 1969 నుంచే మహిళా సంక్షేమానికి బాబా ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు.



### ఏపీ సీఎస్ పదవీకాలం

# పొడిగింపు

- 2026 ఫిబ్రవరి వరకు సీఎస్‌గా బాధ్యతలు
- విజయానంద్ తర్వాత నూతన సీఎస్‌గా సాయిప్రసాద్
- ఇద్దరు అధికారులకు ప్రభుత్వం నుంచి అందిన సమాచారం

అమరావతి,నవంబర్22,(నిజం చెపుతాం)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె. విజయానంద్ పదవీ కాలాన్ని పొడిగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆయన పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియనుండగా, మరో మూడు నెలల పాటు ఆయన సర్వీసును పొడిగించాలని నిర్ణయించారు.

## తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన

# 37 మంది మావోయిస్టులు

- లొంగిపోయిన వారిలో కీలకనేత ఆజాద్
- లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు
- మిగిలిన 34 మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మావోయిస్టులు
- లొంగిపోయిన మావోయిస్టులు ఆయుధాలు అప్పగించినట్లు తెలిపిన డీజీపీ





హైదరాబాద్,నవంబర్22,(నిజం చెపుతాం)
తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిపై ప్రభుత్వం రూ.1.41 కోట్ల రివార్డు ప్రకటించింది. లొంగిపోయిన వారికి తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నారని తెలిపారు.మిగిలిన 34 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని ఆయన వెల్లడించారు.లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు తెలిపారు.

### డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువత పెద్ద ఎత్తున

# ప్రచారం చేపట్టాలి

- 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందన్న ఉప రాష్ట్రపతి
- శ్రీ సత్యసాయి విద్యాసంస్థల క్రమశిక్షణ, విలువలు అమోఘమని ప్రశంస
- ప్రధాని మోదీ వల్లే భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదిగిందన్న సీపీ రాధాకృష్ణన్



న్యూఢిల్లీ,నవంబర్22,(నిజం చెపుతాం)
శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో పాల్గొన్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే నెంబర్-1 స్థానంలో నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధిలో నేటి పట్టభద్రులు కీలక భాగస్వాములు కానున్నారని ఆయన అన్నారు. శ్రీ సత్యసాయి జయంత్యుత్సవాల్లో గత మూడు రోజులుగా దేశంలోని అత్యున్నత స్థాయి ప్రముఖులు పాల్గొనడం, బాబా ఎంతటి శక్తిమంతులో తెలియజేస్తోందన్నారు.

# నవంబర్ 23 న జరిగే కార్మిక కుటుంబాల సమ్మేళనం లో పాల్గొని జయప్రదం చేయండి





**- జిడికె 11వ ఇంక్లైన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్**

రామగుండం నవంబర్ 22,( నిజం న్యూస్)దేశంలో ప్రజా,కార్మిక వర్గ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వంద సంవత్సరాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆధ్వర్యంలో..నవంబర్ 23 న గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో ఉదయం 10 గంటలకు కార్మిక కుటుంబాల సమ్మేళనం జరుగుతుందని,దీనిని కార్మిక వర్గం తమ కుటుంబ సభ్యుల తో జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ కోరారు. శనివారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ లో జరిగిన సమావేశంలో..ఆయన కార్మికులను కలిసిన అనంతరం మాట్లాడుతూ...సిపిఐ పార్టీ డిసెంబర్ 26 కు వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా,నేటి తరానికి పార్టీ చరిత్ర తెలియాలనే ఆలోచన తో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ బ్రాంచి ఆధ్వర్యంలో.. ఆదివారం రోజున కార్మిక కుటుంబాల సమ్మేళనం పేరు తో కార్యక్రమం ఏర్పాటు చేయనైనదని ఆయన అన్నారు.ఈ సమ్మేళనంలో.. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మరియు కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య,కొరిమి రాజ్ కుమార్ లు పాల్గొని ప్రసంగించెదరని ఆయన పేర్కొన్నారు.కనుక కార్మిక సోదరులు తమ కుటుంబ సభ్యుల తో కలిసి,అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఇంకా ఈ సమావేశంలో.. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్, నాయకులు సిద్దమల్ల రాజు,చెప్యాల భాస్కర్, ఎం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.


# గెజిట్ చేసిన లేబర్ కోడ్ల రద్దుకై కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలి

**- టి యు సి ఐ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తోకల రమేష్,కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్ పిలుపు.**




రామగుండం నవంబర్ 22, (నిజం న్యూస్)తేదీ:22:11:2025 నాడు, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ ఆధ్వర్యంలో.. ఎన్టిపిసి మెయిన్ గేట్ ఎదురుగా మోడీ ప్రభుత్వం నిరంకుశంగా గెజిట్ చేసిన లేబర్ కోడ్ గెజిట్ పత్రాలను దగ్ధం చేసి,నిరసన తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో టి యు సి ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తోకల రమేష్ కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్ మాట్లాడుతూ...కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను అమలుల్లోకి తెస్తూ,ఉత్తర్వులు ఇచ్చింది. మన సార్వత్రిక సమ్మెలను నిరసన ఆందోళనలను ఖాతరు చేయలేదు.కార్మిక చట్టాలకు వలస పాలన వాసనలు ఉన్నాయని వాటిని ఆధునికరించి అమలు చేసేందుకే నాలుగు లేబర్ కోడ్లు తెస్తున్నామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్న దంతా..అబద్ధం.వలస పాలనకు మించి బానిసత్వాన్ని కార్మిక వర్గం మీద రుద్దేందుకు కార్పొరేట్లకు కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసేందుకు నాలుగు లేబర్ కోడ్ లలో అనేకమైన కార్మిక వ్యతిరేక మార్పులను చొప్పించారు.అందులో మచ్చుకు ఒక ఉదాహరణ అందరి దృష్టికి తెస్తున్నాం. ఇప్పటివరకు ఏదైనా కర్మాగారం లేదా కంపెనీ లే-ఆఫ్ చేయాలన్నా, లేదా లాకౌట్ చేయాలన్న 100 మంది అంతకుమించి కార్మికులు ఉంటే ఆ సంస్థ తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి.ఇప్పుడు ఈ షరతు 300 మంది కార్మికులు ఉన్న కంపెనీలకు ఫ్యాక్టరీలకు వర్తించే,విధంగా మార్చారు.అంటే 300 లోపు కార్మికులు పనిచేసే ఫ్యాక్టరీలు కంపెనీల యజమానులు తమ ఇష్టానుసారం పరిశ్రమలను లే-ఆఫ్ లేదా లాకౌట్లు చేసుకోవచ్చు.ఈ విధంగా మూసివేస్తామని బెదిరిస్తూ కార్మికుల హక్కుల మీద ఉద్యోగ భద్రత మీద జీతభత్యాల మీద వేటు వేసేందుకు యాజమాన్యాలకు ఆయుధం ఇస్తున్నారు. ఇలాంటి ఆయుధాలు ఈ లేబర్ కోడ్ల ద్వారా, కార్పొరేట్లకు చాలానే అందిస్తున్నారు.అందుకే ఈ లేబర్ కోడ్లను కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తూ,29 కార్మిక చట్టాలను అమలు చేయాలని,డిమాండ్ చేశారు.మోడీ ప్రభుత్వం నిరంకుశంగా గెజిట్ చేసిన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని,డిమాండ్ చేశారు. భారత కార్మిక వర్గమంతా ఐక్యంగా మోడీ ప్రభుత్వ చర్యలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో.టి యు సి ఐ పెద్దపల్లి జిల్లా నాయకులు కలవల రాయమల్లు, సదానందం,స్వరూప, రాజయ్య,లత,మధునమ్మ, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన నాయకులు...



జడ్చర్ల నవంబర్ 22, (నిజం చెపుతాం) జడ్చర్ల మున్సిపాలిటీ శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శనివారం ఉదయం జడ్చర్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది బాలకృష్ణ , శ్రీ రంగనాయక స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులు కాల్వ రాంరెడ్డి అయ్యప్ప దీక్ష స్వీకరించారు.గురుస్వామి దాచేపల్లి చంద్రయ్య, దాచేపల్లి రాఘవేంద్ర గురుస్వాములు ఆధ్వర్యంలో 35 మంది అయ్యప్ప దీక్ష స్వీకరించారు. అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు సాత్విక ఆహారం తీసుకుంటూ ,నియమాలు పాటించాలని సూచించారు తదనంతరం భాదేపల్లి అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు .ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారి కృష్ణమూర్తి అయ్యగారు పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీకి తిమ్మాజిపేట కెజిబివి స్పెషల్ ఆఫీసర్



జడ్చర్ల నవంబర్22, (నిజం చెపుతాం) రాష్ట్ర ప్రభుత్వం కరికులంలో భాగంగా ఖాన్ అకాడమీ స్టెమ్( డిజిటల్ లెర్నింగ్) అనే కార్యక్రమాన్ని ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో ఇంప్లిమెంటేషన్ చేయడం జరిగింది. దానిలో భాగంగా గత ఆరు నెలల నుండి పాఠశాల వారీగా ప్రోగ్రెషన్ రిపోర్టు తీసుకున్నట్లయితే కేజీబీవీ తిమ్మాజీపేట రాష్ట్రస్థాయిలో టాప్ త్రీ లో ఉన్నది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం మొత్తంపై ముగ్గురు స్పెషల్ ఆఫీసర్లను మాత్రమే ఢిల్లీ సమ్మిట్ లో పాల్గొనేందుకు ఎంపిక చేయగా అందులో తిమ్మాజిపేట స్పెషల్ ఆఫీసర్ %ఖ%.సుజాత (3 వ వార్డు కౌన్సిలర్ దేశావలి సతీష్ సతీమణి) ని ఖాన్ అకాడమీ ఎడ్యుకేషన్ సమ్మిట్ వారు ఢిల్లీకి ఆహ్వానించడం జరిగింది.

# సర్పంచ్ రిజర్వేషన్లు ఏ విధంగా ఖరారు చేస్తారు..



జడ్చర్ల నవంబర్ 22, (నిజం చెపుతాం మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి దయచేసి మహబూబ్నగర్ జిల్లాలోని ప్రజలకు తెలియజేయండి సర్పంచుల యొక్క రిజర్వేషన్లు ఏ ప్రాతిపదికన నిర్ణయిస్తారు, బీసీ, ఎస్సీ, ఎస్టీ స్థానాలు జనాభా (పాపులేషన్) ప్రాతిపదికన ఖరారు చేస్తారా లేదంటే పర్సంటేజ్ ఆఫ్ పాపులేషన్( పర్సంటేజ్ ఆఫ్ పాపులేషన్) ప్రకారం తీసుకుంటారా,సర్పంచుల రిజర్వేషన్లు నిర్వహించేటప్పుడు సర్పంచుల సంఘాలకు, ఎంపీటీసీల సంఘాలను ఆహ్వానించండి, సర్పంచుల రిజర్వేషన్ల పైన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఒక పత్రిక సమావేశం నిర్వహించి ఏ విధంగా రిజర్వేషన్లు ఫైనల్ చేస్తారు అనేది ప్రజలకు తెలియజేస్తే బాగుండేది, రిజర్వేషన్ల ఖరారు మీరు పారదర్శకంగా నిర్వహించాలి రాజకీయ నాయకుల ఒత్తిడి వల్ల గ్రామాలలోని సర్పంచ్ల రిజర్వేషన్లు తారుమారు చేయాలి అని చూస్తే అది ఆ గ్రామానికి అన్యాయం చేసినట్లే అవుతుంది. సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు చేసేటప్పుడు మండల సర్పంచుల సంఘాలకు తెలియజేస్తే చాలామంది ప్రజలకు అపోహలు కలుగకుండా వారు సమాధానం చెబుతారు, కాబట్టి రిజర్వేషన్లు ఖరారు చేసేటప్పుడు వాటి యొక్క విధి విధానాలు స్పష్టంగా అందరికీ తెలిసే విధంగా నిర్వహించాలి అని జిల్లా సర్పంచుల సంఘం తరపున కోరుతున్నాము. అని ప్రనిల్ చందర్ తెలియజేశారు

# సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం ఐక్యత





**బి నేటి కార్యక్రమ ముఖ్య అతిథి మహారాష్ట్ర రాజ్యసభ సభ్యులు డాక్టర్ అనిల్ సుక్దేవరావు బోండేబి - మహబూబాబాద్ జిల్లా. ఎన్టీఆర్ స్టేడియంలో సర్దార్150 యూనిటీ మార్చ్ ను ప్రారంభించిన మహారాష్ట్ర ఎంపీ, జిల్లా కలెక్టర్**

మహబూబాబాద్,22,నవంబర్, టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం నేటికీ ఐక్యతతో ఉందని మహారాష్ట్ర రాజ్యసభ సభ్యులు అనిల్ సుక్దేవరావు బోండే అన్నారు శనివారం మహబూబాబాద్ జిల్లా.ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మై భారత్, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి సంస్థల ఆధ్వర్యంలో సర్దార్150 ఐక్యత పాదయాత్రను ఎన్టీఆర్ స్టేడియం నుండి కోర్టు సెంటర్ వరకు నిర్వహించారు ఈ సందర్భంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి రాజ్యసభ సభ్యులు అనిల్ సుగ్దేరావు బొండే, కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, పూలమాలవేశారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ భారతదేశ భిన్నత్వంలో ఏకత్వం, విడివిడిగా ఉన్న భారతదేశంలో ఏకతాటిపై నడిపించిన గొప్ప మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆయన కొనియాడారు భారతీయులమంతా స్వదేశీ వస్తువులనే ఉపయోగించాలని, పటేల్ అనుసరించిన దృఢ సంకల్పాన్ని నేటి యువతరం వారి అడుగుజాడల్లో నడవాలని, చెడు వ్యసనాలు మరియు డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలని వారు పిలుపునిచ్చారుజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు.అలాగే ఆత్మ నిర్భర్భారత్ ప్రతిజ్ఞ చేయించారు, అనంతరం మొక్క నాటి నీరు పోసి, జెండా ఊపి పాద యాత్రను ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరిండెంట్ బానోతు దేవిలాల్, డివైఎస్ఓ, ఓలేటి జ్యోతి డీఐఈఓ మదార్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్,ఎమ్ ఆర్ ఓ రాజేశ్వరరావు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ప్రభుత్వంచే నామినేట్ చేయబడ్డ మెంబర్స్ సింగారపు సతీష్ , తాడపూర్ణ చందర్, ప్రేమ్ రాయుడు మై భారత్ వాలంటీర్లు, బానోతు వీరన్న నాయక్, బాదావత్ సురేష్ నాయక్, వెల్దండ సురేష్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ విజయ, మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 1500 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం 150 సంవత్సరాల మహోత్సవం

**- ఈ మహోత్తరమైన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలమూరు మోడీ బండారి శాంతి కుమార్**






జడ్చర్ల నవంబర్ 22 (నిజం చెపుతాం)శనివారం పట్టణ కేంద్రంలో నేతాజీ చౌరస్తాలో మన తల్లి భూమి గౌరవాన్ని ప్రతిధ్వనించే సామూహిక వందేమాతరం జాతీయ గీతం 150 వ సంవత్సరం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశానుసారము పట్టణ మాజీ అధ్యక్షుడు సామల నాగరాజు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్త బంధువులతో ూకార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతి కుమార్ రావడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఆనాడు స్వాతంత్ర ఉద్యమం కోసం జాతిని జాగృతం చేయడానికి ఉద్భవించిన వందేమాతరం గీతం ఎంతో మందిని ఉత్తేజపరిచి యువతలో దేశభక్తి నింపితెల్లదొరలను తరిమికొట్టి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంది ప్రతి వ్యక్తులో దేశభక్తి నిండి ఉండాలని ఎక్కడున్న దేశం కొరకు పాటుపడుతూ భారతదేశ సంస్కృతిని కాపాడడం కోసంభారత ఖ్యాతిని ప్రపంచ నలుమూలల వ్యాపింప చేయడం కోసం పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులుగుజ్జులప్రతాపరెడ్డి ,ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ గౌడ్ , మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జ్యోతి, శేఖర్, రవి ముదిరాజ్, కృష్ణ, కిట్టు, గౌండ్లరాజు,అవినాష్ , శ్రీనివాస్ గౌడ్ అరవింద్ గౌడ్, మయూరినాథ్ దివాకర్ గౌడ్, రామకృష్ణ, ఆంజనేయులు, సాయి రాజేష్, శివకుమార్ తాడెం చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పదవుల నామినేషన్ స్వీకరణ



జడ్చర్ల నవంబర్ 22 (నిజం చెపుతాం) శనివారం జడ్చర్ల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్స్ మహబూబ్నగర్ జిల్లా కెమిస్ట్రీ అసోసియేషన్ సెక్రెటరీ నారాయణ రెడ్డికి సమర్పించారు ఇచ్చిన అభ్యర్థులు గౌరవ అధ్యక్షులుగా కిరణ్ కుమార్ పట్టణ అధ్యక్షుడిగా ముచ్చర్ల శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శిగా శేఖర్ కోశాధికారిగా రాంప్రసాద్ లు నామినేషన్స్ సమర్పించినారు ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ యజమానులు ఈహెచ్ అబ్దుల్ కరీం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

# 10వ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా దృష్టి సారించాలి



**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి(నిజం చెపుతాం)నవంబర్ 22: భూపాలపల్లి జిల్లాలోని ఐడిఓసి సమావేశ మందిరంలో 10వ తరగతి ఫలితాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు నమోదు, యుడైస్, ఆధార్, అపార్ జారీ, పాఠశాలల్లో సౌకర్యాల కల్పన తదితర అంశాలపై మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, హెచ్ఎంలతో శనివారం కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరం జిల్లా 93.55 శాతం ఫలితాలు సాధించామని, ఈ సంవత్సరం నూరు శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల ప్రగతిని మెరుగుపరచడానికి ప్రతి పాఠశాలలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ముఖ గుర్తింపు హాజరు ప్రస్తుతం 68.30 శాతం మాత్రమే ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల హాజరు తక్కువగా ఉంటే విద్యార్థుల హాజరు ఎలా పెరుగుతుందని అని ప్రశ్నించారు.విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు 62 శాతంగా ఉండటంతో, దీన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్లస్టర్ స్థాయి సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించి, వివరాలను తప్పనిసరిగా పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. గత నెల జరిగిన సమావేశంలో 32 పాఠశాలల్లో జీరో ఎన్‌రోల్మెంట్ ఉందని, ప్రస్తుతం వాటికి అదనంగా 7 పెరిగి 39 అయ్యాయని పేర్కొంటూ, తగ్గాల్సిన సంఖ్య పెరగడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన 943 పనులకు 634 పనులు పూర్తి అయ్యాయని, సంవత్సరన్నర కాలం గడిచినా ఇంకా ఎందుకు పెండింగ్ ఉన్నాయని సంబంధిత ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తెచ్చి నెల రోజుల్లో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనంగా ఏఐ లాబ్స్ ఏర్పాటుకు ప్రతి పాదనలు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పంట కాలువలకు భూసేకరణపై ఐడిఓసి కార్యాలయంలో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి(నిజం చెపుతాం)నవంబర్ 22: భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పంట కాలువలకు భూసేకరణ, ఎంజాయ్‌మెంట్ సర్వే ప్రగతిపై శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, మెగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంట కాలువలు నిర్మాణానికి ఎంత భూమి అవసరం ఉంది, ఎంత మంది రైతుల భూములు కోల్పోతున్నారు, ఎన్ని ఎకరాలు అవసరం అవుతుందనే అంశాలపై సమగ్రంగా వివరించారు. ప్రాజెక్టు ప్రగతిపై ప్రతి వారం సమీక్ష ఉంటుందని గత వారం సమీక్షలో చేసిన సూచనల మేరకు, ఈ వారం వరకు సాధించిన పురోగతిని సమీక్షించారు. సర్వేలో ప్రభావిత గ్రామాలు, సర్వే నంబర్లు, రైతుల వారీగా భూ వివరాలు, పంటల సాగుపై స్పష్టమైన అవగహన కలిగి ఉండాలని సూచించారు. పంట కాలువల నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా సాగేందుకు, అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎస్డీసి రమేష్, ఇరిగేషన్, మహదేవపూర్, కాటారం, మల్హర్, మహా ముత్తారం మండలాల తహసీల్దార్లు, మెగా కంపెనీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై ఆలేరు మండలంలో సీఈవో శోభారాణి సమీక్ష



ఆలేరు, నవంబర్ 22 (నిజం చెపుతాం) ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) శోభారాణి శనివారం నాడు సందర్శించారు.రాబోయే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలో జరుగుతున్న ఏర్పాట్లు,అధికారులు చేపట్టుతున్న చర్యలు,ప్రణాళికలు మరియు పని పురోగతిపై విస్తృతంగా సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా సీఈవో శోభారాణి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు పూర్తిస్థాయిలో,పారదర్శకంగా,నిబంధనలకు లోబడి నిర్వహించడానికి ప్రతి అధికారి అత్యంత బాధ్యతతో పని చేయాలని సూచించారు.ముఖ్యంగా వార్డు రిజర్వేషన్లు ఖరారుచేయడం,పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు,బూత్ స్థాయిలో చేయవలసిన భౌతిక ఏర్పాట్లు,సిబ్బంది కేటాయింపు,ఓటర్ల సౌకర్యాలు వంటి అంశాలను ఖచ్చితంగా ఎన్నికల నియమావళికి అనుగుణంగా సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్,ఎంపీ ఓ,మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.స్థానికంగా ఎన్నికల ఏర్పాట్లను వేగవంతం చేయడానికి సీఈవో గారు పలు సూచనలు,దిశానిర్దేశాలు ఇచ్చారు.

# పబ్బు రాజు గౌడ్-అరుణ దంపతులు ఉన్నత పదవులు అధిరోహించాలి





**- పెళ్లిరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ**

**- శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి**

చౌటుప్పల్,నవంబర్22(నిజం చెపుతాం): శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం చౌటుప్పల్ లో 22/11/2025 శనివారం మాలాధారణ వేసుకున్న అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరణ మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జి పబ్బు రాజు గౌడ్-అరుణ దంపతుల పెళ్లి రోజు సందర్భంగాశ్రీ సీత రామాచంద్రస్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి మరియు పాలకవర్గం కామిశెట్టి చంద్రశేఖర్,గుర్రం వెంకటేశం,వర్కాల వెన్నల-రవి గౌడ్ తూర్పటి నర్సింహా గార్లు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు.. కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజుగౌడ్-అరుణ పుణ్య దంపతుల పేరు మీద అన్న ప్రసాద వితరణ అయ్యప్ప మాలాధారణ వేసుకున్న భక్తులకు చేయడం మాకు సంతోషంగా ఉందన్నారు.పబ్బు రాజు గౌడ్-అరుణ లు ప్రభుత్వ పరంగా ఉన్నత పదవులు అధిరోహించి,అయ్యప్ప స్వామి అనుగ్రహం ఉండాలని అయ్యాప్ప స్వామిని కోరుకున్నారు.అయ్యప్ప దీక్ష చేస్తున్న స్వాములు అయ్యప్ప మాల దారణ ఉన్నప్పుడు ఎంత నిష్టగా ఉంటారో మాల విసర్జన చేసిన తర్వాత కూడా చెడు వ్యసనాలకు వదిలేయాలి. మంచి మార్గంలో నడుస్తూ నిత్యం అయ్యప్ప నామస్మరణ చేసుకుంటూ ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి,ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్,రాచకొండ భార్గవ్,ఉడుగు శ్రీనువాస్ గౌడ్,బోడిగే బాలకృష్ణ గౌడ్,కంచరకుంట్ల రాంరెడ్డి,సుర్వి మహేష్ గౌడ్, గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,కంచరకుంట్ల వెంకటరెడ్డి,సుక్క సుదర్శన్,ఉష్కాగుల నాగరాజు గౌడ్,కుంటల శశికాంత్,పాశం కృష్ణ,బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి,పెంబర్ల గణేష్,పస్తం గంగారాములు,చెరుకు లింగస్వామి,బుర్ర శివ గౌడ్,ముదిగొండ మహేష్,దేప శ్యామ్ సుందర్,తొర్పునూరి లింగస్వామి,పబ్బతి వెంకటేష్,బక్క సాయి, తదితరులు పాల్గోన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ తీవ్రస్థాయి నిరసన అండర్‌పాస్ బ్రిడ్జి వెంటనే






ఆలేరు నవంబర్ 22 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని గుండ్లగూడెం రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఆలేరు మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష రెండవ రోజుకు చేరుకుంది.గుండ్లగూడెం గేటు వద్ద జరుగుతున్న ఈ దీక్షలో మండల బీజేపీ అధ్యక్షులు కుమారస్వామి గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుబడుతూ అండర్‌పాస్ నిర్మాణం అత్యవసరమని గుండ్లగూడెం, శివలాల్ తండా,పటేల్ గూడెం,శ్రీనివాసపురం వంటి గ్రామాల్లో దాదాపు 8,000 మంది ప్రజలు నివసిస్తున్నారని,రైల్వే గేటు కారణంగా వారు సంవత్సరాలుగా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఒకప్పుడు జాతీయ రహదారిగా ఉన్న ఈ మార్గం మీద వందలకొద్దీ వాహనాలు ప్రయాణించేవి.రైల్వే గేటు మూసివేయబడటం వల్ల ఆర్టీసీ బస్సు సదుపాయం రెండు దశాబ్దాలుగా అందడం లేదని చెప్పారు.ప్రజలు విద్య,వైద్యం,ఉద్యోగం,అత్యవసర పనుల కోసం ఈ మార్గాన్నే ఉపయోగించాల్సి వస్తోంది.ప్రతి పది నిమిషాలకు గేటు పడటంతో వందల మంది ప్రజలు గంటల తరబడి చిక్కుకుపోతున్నారు.పరీక్షలకు వెళ్లే విద్యార్థులు సమయానికి చేరుకోలేకపోతున్నారు.అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఆసుపత్రికి తరలించాల్సిన రోగులు గేటు పడటంతో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలూ ఉన్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాదు,రైల్వే అండర్‌పాస్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నిధులు విడుదల చేసినప్పటికీ,రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వకపోవడం వల్ల పనులు నిలిచిపోతున్నాయని ఆయన ఆరోపించారు.ఎన్నికల ముందు స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మిస్తామని గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరలేదని మండిపడ్డారు.రెండు సంవత్సరాలు గడిచినా పనులు ప్రారంభం కాకపోవడం ప్రజలను తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు.అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అనుమతులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ రిలే నిరాహార దీక్షలో గుండ్లగూడెం,పటేల్ గూడెం,శివలాల్ తండా,శ్రీనివాసపురం గ్రామాలకు చెందిన మహిళలు,యువత,వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు శేషత్వం,అమరేందర్,ఎలగల వెంకటేష్,గ్రామ అధ్యక్షులు మైదం రాంప్రసాద్,బైరి మహేందర్ గౌడ్,గాదె వాసు,జిల్లా నాయకులు వడ్డేమాన్ నరేందర్,బందెల సుభాష్,బడుగు జాంగిర్,కంతుల శంకర్,గిరబోయిన పరుశరాములు,కొత్తపెల్లి శివ,చౌడబోయిన సంతోష్,కంసాని బన్నీ,శ్రీకాంత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పబ్బు రాజు గౌడ్-అరుణ దంపతుల పెళ్లిరోజు





**- అమ్మానాన్న అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం**

**- 14వవార్డు మాజీ కౌన్సిలర్ సందగల్ల విజయ-సతీష్**

చౌటుప్పల్,నవంబర్22(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 14వ వార్డు మాజీ కౌన్సిలర్ సందగళ్ళ విజయ-సతీష్ గౌడ్ ల ఆధ్వర్యంలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఇంచార్జ్ పబ్బు అరుణ-రాజు గౌడ్ ల 28వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం 14వ వార్డులోని పాటిమీది ఆంజనేయస్వామి దేవాలయంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మానాన్న అనాధాశ్రమంలో అనాదులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ.. యువ నాయకులు పబ్బు రాజు గౌడ్-అరుణ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిపై ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలన్నారు.వారు ఇంకా ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని ఈ సందర్భంగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,ఎఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్,కాంగ్రెస్ నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,కామిశెట్టి భాస్కర్,పాశం సంజయ్ బాబు,దాచపెల్లి ప్రకాష్,మొగుదాల రమేష్ గౌడ్,బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్,మరగొని శేఖర్ గౌడ్,దేప శ్యాంసుందర్,సుర్వి మహేష్ గౌడ్,పబ్బు శ్రీకాంత్ గౌడ్,మలిగే మల్లేష్,సందగళ్ళ కిరణ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చౌటుప్పల్ లో పబ్బు రాజు గౌడ్-అరుణ దంపతుల 28వ వివాహ వార్షికోత్సవం



**- శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు**

**- అయ్యప్ప మాలదారులకు అన్నదాన కార్యక్రమం**

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్**

చౌటుప్పల్,నవంబర్22(నిజం చెపుతాం): చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శనివారం పబ్బు రాజు గౌడ్-అరుణ దంపతుల 28వ వివాహ వార్షికోత్సవాన్ని చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్,చౌటుప్పల్ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో పబ్బు రాజు గౌడ్ దంపతుల పేరు మీద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అయ్యప్ప మాలదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి రాజు గౌడ్-అరుణ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, పట్టణ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్,షాది ఖానా చైర్మన్ ఎండి కరీం,నాయకులు మోగుదాల రమేష్ గౌడ్,పాశం సంజయ్ బాబు సైదులు గౌడ్,బొడిగె బాలకృష్ణ,కంచరకుంట్ల రామిరెడ్డి,మలిగే మల్లేష్,సందగళ్ళ సతీష్,ఊడుగు రమేష్,ఉడుగు శ్రీనివాస్ గౌడ్,పస్తం గంగా రాములు,దేప రాజు,పబ్బు శ్రీకాంత్,బొంగు శ్రీను,ఊదరి నరసింహ,వర్కాల కుమార్,ఎండి ఎజాస్,చింతకింది గణేష్,నల్ల బాలరాజు,పాలకూర్ల మహేష్ మరియు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అయ్యప్ప మాలదారులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను కాల్చడం వలన పర్యావరణం పై దుష్ప్రభావం పడుతుంది..



**- నగరపాలక సంస్థ కమిషనర్ జే.అరుణశ్రీ**

**- నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఆధ్వర్యంలో..పోస్టర్ విడుదల..**

రామగుండం నవంబర్ 22, (నిజం న్యూస్)చెత్తను కాల్చడం వలన పర్యవరణం పై దుష్ప్రభవం పడుతుందని ప్రజల్లో అవగాహన కల్పించడానికి జిల్లా అన్ నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఆధ్వర్యంలో.. రూపొందించిన పోస్టర్ ను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు),రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్బంగా..ఆమె మాట్లాడుతూ...చెత్తను తగలబెట్టడం నేరమని ఇందుకు ఐదు వేల రూపాయల జరిమానాతో పాటు,బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో..నేషనల్ గ్రీన్ కార్ప్స్ కోఆర్డినేటర్,తెలంగాణ పర్యావరణ విద్య బ్రాండ్ అంబాసిడర్ గూళ్ళ అంజన్ కుమార్,నగర పాలక సంస్థ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్ పాల్గొన్నారు.

# గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్ నందు సదరం/యూ.డి.ఐ.డి క్యాంపుల నిర్వహణ..

**- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని**

రామగుండం నవంబర్ 22,( నిజం న్యూస్)పెద్దపల్లి జిల్లాలో..ప్రతినెల సదరం/యూ.డి.ఐ.డి క్యాంపుల నిర్వహణ రామగుండం,గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్ నందు పారదర్శకముగా.. నిర్వహించడం జరుగుతుందని,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని శనివారం ఒక ప్రకటనలో..తెలిపారు.ప్రతి నెల వారిగా జిల్లాలో 21 కేటగరీలకు సంబందించిన, దివ్యాంగులకు ఆయా తేదిలలో సదరం/యూ.డి.ఐ.డి.క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని,పెద్దపల్లి జిల్లాలో.. నవంబర్-2025 నెలకు సంబందించి,తేది:26 నవంబర్ న,శారీరక వికలాంగులకు,28 నవంబర్ న చెవిటి వారికి,29 నవంబర్ కళ్ళు,దృష్టి లోపం గల వారికి క్యాంపులు నిర్వహించ బడుతుందని,పెద్దపల్లి జిల్లాలో..కొత్తగా వికలత్వం సంబందించి.. మీసేవ నందు సదరం/ యూ.డి.ఐ.డి.నమోదు చేసుకున్న,రెన్యూవల్ గురించి నమోదు చేసుకున్న వారు,మీకు'ఏ'తేదిన రమ్మని సమాచారము,ఫోన్ వచ్చిన వారు ఆయా తేదిలలో సదరం/యూ.డి.ఐ.డి క్యాంపునకు మీ వికలత్వమునకు సంబందించిన,పూర్తి సమాచారంతో.. క్యాంపునకు హాజరు కావలని,క్యాంపునకు హాజరు అయిన తదుపరి సంబందిత దృవీకరణ సర్టిఫికెట్ (యూ.డి.ఐ.డి.)కార్డు మీ ఇంటి అడ్రస్ వివరములకు పోస్టు ద్వార వస్తుందని తెలిపారు.ఎవరైన మధ్యవర్తులు,హాస్పిటల్ సిబ్బంది,ఇతర సిబ్బంది,మిమ్ములను డబ్బులు,ఇతర ఏ విధముగానైనా ప్రలోభాలకు గురి చేసి సర్టిఫికెట్ వచ్చేల చేస్తామని,మిమ్ములను సంప్రదిస్తారో..అట్టి వారి వివరాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం,జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పెద్దపల్లి రూమ్:నెంబర్.201 నందు వారి వివరాలు అందించగలరని,క్యాంపుకు వచ్చే, దివ్యాంగులకు సంబంధం లేని వ్యక్తులు సదరం క్యాంపు ఆవరణలో పలుమార్లు కనిపించినచో..ఆ వ్యక్తుల వివరాలు పోలీసు శాఖకు చర్య నిమిత్తం సమాచారం ఇవ్వ బడుతుందని,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని ఆ ప్రకటనలో తెలిపారు.

# అవినీతి ఊబిలో పాకిస్థాన్... ఐఎంఎఫ్ తీవ్ర హెచ్చరిక

పాకిస్థాన్‌లో అవినీతి సంబంధిత మనీ లాండరింగ్ ప్రమాదం అత్యంత తీవ్ర స్థాయిలో ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) హెచ్చరించింది. దేశంలో జవాబుదారీతనం బలహీనంగా ఉండటం, దర్యాప్తు సంస్థల పనిలో తరచూ రాజకీయ జోక్యం జరగడమే ఈ దుస్థితికి ప్రధాన కారణాలని స్పష్టం చేసింది. ఈ మేరకు పాకిస్థాన్ ఆర్థిక మంత్రిత్వ శాఖ నవంబర్ 19న విడుదల చేసిన 'గవర్నెన్స్ అండ్ కరప్షన్ డయాగ్నస్టిక్' నివేదికలో ఐఎంఎఫ్ ఈ కీలక విషయాలను వెల్లడించింది.ఐఎంఎఫ్ నివేదిక ప్రకారం, బ్యాంకింగ్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం, ప్రభుత్వ కొనుగోళ్లు వంటివి మనీ లాండరింగ్‌కు అత్యంత ప్రమాదకర రంగాలుగా ఉన్నాయి.

# కోట ఉత్తరయ్య బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై,

**- సహోదరులతో మాట్లాడి భవిష్యత్తు రాజకీయ నిర్ణయం.**




గార్ల, నవంబర్ 22, నిజం న్యూస్:– కోట ఉత్తరయ్య (81) గార్లకు చెందిన సుదీర్ఘ రాజకీయ చరిత్ర, అనుభవం కలిగిన, ఎన్నో డక్కా ముక్కలు, తిన్న కోట ఉత్తరయ్య, టిఆర్ఎస్ పార్టీలో దాదాపు 12 సంవత్సరాలు కొనసాగి, ఎన్నో ఆటుపోటులు ఎదుర్కొన్న, అనంతరం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అధికారం ఉన్నప్పుడు గాని, అధికారం లేనప్పుడు గాని, ఎంతో అనుభవం కలిగిన తనకు ఎలాంటి అవకాశాలు కల్పించలేదని, అధికారంలో లేకున్నా టిఆర్ఎస్ లోకొన్న సాగుతున్న తనను, తన మిత్రులను, జిల్లా, మరియు నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, కనీసము పలకరింపులే లేవని ఏ సమస్యలు వచ్చినా పట్టించుకునే నాధులే లేరని, స్వతహాగా గాని మరి ఈ విధంగా గాని, ఏ సమస్యలు వచ్చినా అండదండ లేకుండా పోయాయని పార్టీలో గ్రూపు రాజకీయాలు ఎక్కువైపోయారని, మండలంలో ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మొ వద్దో తెలియకుండా ఉన్నదని, కోట ఉత్తరయ్య వాపోయారు. భవిష్యత్తులో తాను మరల కాంగ్రెస్ పార్టీ లో గాని లేదా శాశ్వతంగా రాజకీయాలకు దూరంగా ఉండటం గాని, తన మిత్రులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని కోట ఉత్తరయ్య విలేకరుల తో విలేకరులతో తెలిపారు.

# సుదగాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐడెటింటి కార్డులు క్రీడా దుస్తులు పంపిణీ





**- సుదగాని ఫౌండేషన్ డైరెక్టర్ రాందాస్ గౌడ్**

మోటకొండూరు: నవంబర్22(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా,మోటకొండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు సుదగాని ఫౌండేషన్ ద్వార శనివారం ఐడెటింటి కార్డులు మరియు క్రీడా దుస్తులు పంపిణి చేసిన సుదగాని పౌండేషన్ డైరెక్టర్ సుదగాని రామదాసు గౌడ్ ఈ సందర్భంగా రామదాసు మాట్లాడుతూ...విద్యార్థులు క్రమ శిక్షణతో మెలిగి,శ్రద్ధతో చదువుకోని మంచి ఫలితాలు తీసుకురావాలి అని అన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులకు తమ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,మంచి ర్యాంకులు సాధించేందుకు ప్రోత్సహిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కె.రాజగోపాల్,ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్,విశ్వరూపం,భవానీ,మల్లేశం,ఫరూక్,రమేష్,సుదగాని ఫౌండేషన్ ప్రతినిధులు పల్లె నరేష్ గౌడ్,మాచన

# రాష్ట్ర ప్రభుత్వ హామీలు అమలు చేయాలని నవంబర్ 24న ధర్నాలు జయప్రదం చేయండి.

**- సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్(ప్రజాపందా) తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజపల్లి వీరన్న**



తొర్రూరు నవంబర్ 22(నిజం చెప్పుతాం)తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 3 సంవత్సరాల సంబరాలు పేరుతో ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తుందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా)తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. తొర్రూర్ లో మాస్ లైన్ ముద్రించిన కరపత్రం నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయడంలో విఫలమైనారని అన్నారు. పెన్షన్స్ పెంచకపోవడం, సబ్సిడీ గ్యాస్ అమలు చేయకపోవడం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బిల్లులు ఇవ్వకపోవడం, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అని అన్నారు. గత సంవత్సరం వరి రైతులకు క్వింటాలకు 500 బోనస్ ఇవ్వటంలో ప్రభుత్వ విఫలమైందన్నారు. 3సంవత్సరాల సంబరాల పేరుతో ప్రజాధనాన్నివిచల విడిగా ఖర్చు చేయకుండా ఇచ్చిన హామీల అమలు కోసం దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నవంబర్ 24న రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం సిపిఐ ఎంఎల్ మాస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అన్ని జిల్లా కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నాకు పిలిపి ఇవ్వటం జరిగిందన్నారు.ఈ ధర్నా జయప్రదానికి వివిధ వర్గాల ప్రజానీకం పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో పార్టీ డివిజన్ నాయకులు చింత నవీన్, మండల నాయకులు తండా నరేష్ తో పాటుగా వెంకన్న, భాస్కర్ స్వామి, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ పట్టణ పురోగతికి సమీక్షా సమావేశం

**-మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాం రెడ్డి**



చౌటుప్పల్,నవంబర్22(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాం రెడ్డి శనివారం తన కార్యాలయంలో వివిధ కార్యక్రమాలపై రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం,ఇంటి పన్నుల వసూలు,ట్రేడ్ లైసెన్సుల వసూళ్లు మరియు ప్రగతి పనుల నివేదికలను ఆయా వార్డుల వారిగా వార్డు అధికారులు,బిల్ కలెక్టర్లతో చర్చించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజాక్షేత్రంలో ఎదురయ్యే సమస్యలను మీ స్థాయిలో పరిష్కరించాలని,ప్రతి ఒక్క ఉద్యోగి పూర్తిస్థాయిలో పనిచేసి చోటుప్పల్ పట్టణ అభివృద్ధికి సహకరించాలని వారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య,ఆర్ఓ శ్రీధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కేరళ డీజీపీని సత్కరించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు



నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో)కొత్తపేట: కేరళ రాష్ట్ర డీజీపీ రావాడ చంద్రశేఖర్ (ఐపిఎస్ )పర్యటనలో భాగంగా శనివారం కొత్తపేట నియోజకవర్గం, కొత్తపేట విచ్చేసారు. ఈ సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మర్యాద పూర్వకంగా ఆయనను కలిసి,దుశ్శాలువాతో సత్కరించి, డీజీపీ చంద్రశేఖర్ కు మొక్కను అందించారు.

# కరీంనగర్ సన్ రైజ్ ఆసుపత్రి ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నేతృత్వంలో.. తబితా ఆశ్రమ పిల్లలకు ఉచిత వైద్య శిబిరం

**- మద్దెల దినేష్**



రామగుండం నవంబర్ 22, (నిజం న్యూస్)కరీంనగర్ సన్ రైస్ అస్పత్రి ఆధ్వర్యంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నేతృత్వంలో..రామగుండం తబితా ఆశ్రమంలో.. శుక్రవారం రోజున చేపట్టిన,ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని,ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా..బీఆర్ఎస్ రాష్ట్ర యువనేత కౌశిక హరి హాజరై,ఆశ్రమ పిల్లల ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి అనంతరం,వారు మాట్లాడుతూ...కరీంనగర్ సన్ రైస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో..ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ నేతృత్వంలో..ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభి నందనీయమని, ఆరోగ్యమే మహా భాగ్యమని చలికాలంలో.. పిల్లలందరూ జాగ్రత్తగా వైద్యుల సలహాల మేరకు ఉండాలని, ఆరోగ్యంగా ఉంటేనే మీరు కష్టపడి చదువుకొని మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకొని నేటి పిల్లలే.. రేపటి మేధావులుగా, తయారవుతారని అన్నారు.పిల్లలకు ఎవరూ లేరని బాధపడ వలసిన అవసరం లేదని,తబితా ఆశ్రమానికి నిరంతరం మేము వచ్చి వెళుతూ ఉంటామని, అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది,ఐ సి బి సి అధికారులు,కనకరాజు, నిర్మల,మరియు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు,లెనిన్ ప్రసాద్,నరేంద్ర గౌస్, శ్రీనివాస్,విమల, తదితరులు ఈ కార్యక్రమంలో.. పాల్గొన్నారు.

# కాకినాడ కలెక్టరేట్ వద్ద లేబర్ కోడ్ ల అమలును వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాల ధర్నా

**- కేంద్రం ఇచ్చిన ఆదేశాల ప్రతులు ధగ్నం..**
**- కనీస వేతనం 26వేలు చెల్లించాలని డిమాండ్..**

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో )కాకినాడ కలక్టరేట్ : కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ల అమలును వ్యతిరేకిస్తూ కాకినాడ కలక్టరేట్ వద్ద శనివారం ధర్నా నిర్వహించారు.అనంతరం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల జీవోను ప్రతులను ధగ్నం చేశారు. ఈ సందర్భంగా ఏ.పీ.ఎం.ఎస్.ఆర్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వరులు, ఐ.ఎన్.టి.యు.సి ఏపీ అండ్ తెలంగాణా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లూరి రాజు, ఎ.ఐ.టి.యు.సి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఎ.ఐ.సి.సి.టి.యు రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యన్నారాయణ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం, కార్మికుల సమస్యల ప్రస్తావన చేసే లేబర్ కాన్ఫరెన్స్ నిర్వహణ 2015 నుంచి మానేసి తన వర్గ స్వభావాన్ని చూపించుకుందన్నారు. గతంలో 100 మంది పనిచేసే పరిశ్రమల మూసివేతకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి చట్టం స్థానంలో లేబర్ కోడ్లలో 300 మందిలోపు పనిచేసే పరిశ్రమలు ప్రభుత్వ అనుమతి లేకుండా లే ఆఫ్, లాక్ ఔట్ చేసి కార్మికుల వేతన బేరసారాల సందర్భంగా పరిశ్రమ మూసివేసి కార్మికుల పోరాటాలను నిరుగార్చేందుకు సహకరిస్థాయని విమర్శించారు. ప్రమాదాల సందర్భంగా ప్రిన్సిపల్ ఎంప్లాయర్ అయిన యజమానికి పరిహారం చెల్లించే భాధ్యత నుండి తీసివేసిందని, ఆన్ లైన్ యాప్స్ లో పనిచేసే గిగ్ వర్కర్స్, కోటి మంది పనిచేసే ప్రభుత్వ స్కీం వర్కర్లను కార్మికుల నిర్వచనం నుండి లేబర్ కోడ్లు తొలగించాయని, అన్ని చట్టాలు అమలుచేస్తున్నట్లు యజమాని సొంత పూచీకత్తు ఇస్తే ఎటువంటి చెకింగ్ చేయకుండా చట్టం చేసారని, ఈ 4 లేబర్ కోడ్లు కార్మికుల హక్కుల పాలిట ఉరితాడుగా మరతాయని, నయా బానిసలుగా మారకముందే కార్మికులందరూ ఐక్యంగా బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై రాజకీయ పోరాటానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి మలకా రమణ, వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకటరమణ, టి.రాజా, అజయ్ కుమార్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు భారతి, ఏ.పీ.ఎం.ఎస్.ఆర్.యు నాయకులు అప్పారావు, వర్మ, నరేష్, చరణ్, మహేష్, శివ, జి.జి.హెచ్ శానిటేషన్ రవి, దుర్గమ్మ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పారెడ్డి, ఐ.ఎఫ్.టి.యు నాయకులు గుబ్బల ఆదినారాయణ, ఆర్.రఘువులు, పి.సత్యన్నారాయణ, శ్రీనివాస్, వినోద్, వీరబాబు, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు వివి.రమణ, సాయి గణేష్, ఎ.ఐ.ఎఫ్.టి.యు నాయకులు మడికి సత్యం, ఎ.ఐ.టి.యు.సి నాయకులు కె.వి రామయ్య, ఎన్ అనిల్ కుమార్, అప్పారావు, బాలకృష్ణ, గురుమూర్తి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

**- సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తొర్రూర్**



తొర్రూరు నవంబర్ 22(నిజం చెప్పుతాం) ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆరోగ్యశ్రీ వైద్యులు పి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆరోగ్యశ్రీ వైద్యంలో, సాయి మల్టీ ఆసుపత్రిలో 1000 ఆపరేషన్లు సాయి మల్టీ ఆసుపత్రిలో అడ్డంకులు లేకుండా విజయవంతంగా పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేస్తుందని సాయి మల్టీ ఆసుపత్రిలో ఆర్తో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేస్తుందని సాయి మల్టీ ఆసుపత్రిలో ఆర్తో, న్యూరో, న్యూరో సర్జరీ, డయాలసిస్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. తొర్రూరు డివిజన్ తో పాటు జనగామ జనగామ, సూర్యాపేట, వరంగల్ రూరల్, జిల్లాల ప్రజలు ఆరోగ్యశ్రీ వైద్య సేవలను చదివినయం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అస్పత్రి అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ ప్రొద్దుటూరి గౌరీ శంకర్, వైద్యులు కార్తీక్ శర్మ, బిక్షపతి, అస్పత్రి ఓటీ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘం జై భారత్ రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షులుగా యాకేందర్ గౌడ్



– తొర్రూరు టౌన్ నవంబర్ 22(నిజం చెప్పుతాం)బీసీ సంఘం జై భారత్ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షులుగా తొర్రూర్ మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన పంజాల యాకేందర్ గౌడ్ ఎన్నికయ్యారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు రమణమూర్తి ఆధ్వర్యంలో నియమించబడ్డట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయోద్యమ స్ఫూర్తితో జాతిని ఏకం చేసేందుకు తెలంగాణ రాష్ట్రంలోని 30 జిల్లాలలో బీసీలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు స్వామి వివేకానంద కలలుగన్న వేదాంత మేధస్సు ఇస్లాం శరీరంతో ఉజ్వల భారత్ నిర్మించేందుకు జై భారత్ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నిర్మాణం అవుతున్న దేశభక్తి విశాల ప్రజాస్వామ్యం బలపరచాలని ఆయన పిలుపునిచ్చారు రాష్ట్రంలోని బీసీలందరూ ఒకటి అయి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు అత్యధికంగా ప్రజా ప్రతినిధులు అయ్యేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోని బీసీలందరూ సమైక్యత ఉద్యమంతో బీసీలకు అత్యధిక రిజర్వేషన్లు సాధించేందుకు అందరూ ఏకతాటిపై రావాలని పిలుపునిచ్చారు.

# భాష, సాహిత్య సంపదలు భావితరాలకు అందాలి

**- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు..**

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో)అంబాజీపేట: భాష, సాహిత్య సంపదను,కళా సంస్కృతిని భావితరాలకు వారసత్వంగా అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. అంబాజీపేటలో శనివారం జరిగిన అరిగెల బలరామమూర్తి సాహితీ కళాపీఠం తృతీయ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సాహిత్యాన్ని, కళలను, కళాకారులను ప్రోత్సహిస్తూ బలరామమూర్తి కళాపీఠం చేస్తున్న సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. బలరామమూర్తి జన్మదినం సందర్భంగా ఆయనను అభినందించారు. కవి నాగారపు సత్యనారాయణ రచించిన "బతుకు చిత్రం" కవితా సంకలనం, అంజనీ గాయత్రి రచించిన మయూరి (నవల) పుస్తకావిష్కరణ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. భవిష్యత్తులో కళాపీఠం ఆధ్వర్యంలో మరిన్ని ఉన్నతమైన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మోడరన్ హ్యూమానిటీ క్లబ్ 41వ యూనిట్ చైర్మన్ గా కృష్ణా ఎంపోరియం నానాజీ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... నవంబర్ 22..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ భావనతో త్వరలో ప్రారంభించనున్న మోడరన్ హ్యూమానిటీ క్లబ్ ఆవిష్కరణలో భాగంగా శనివారం కాకినాడకి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, కృష్ణా ఎంపోరియం అధినేత నానాజీని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మోడరన్



హ్యూమానిటీ క్లబ్ కి సంబంధించిన ప్రతిపాదనను నానాజీకి, జి. వి. రావు వివరించారు. హ్యూమానిటీ క్లబ్ యూనిట్ చైర్మన్ గా ఆయనను జి. వి. రావు సాదరంగా ఆహ్వానించారు. తన ప్రతిపాదనకు నానాజీ సానుకూలంగా స్పందించినట్లు జి. వి. రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని దశలవారీగా మరింత విస్తృతం చేస్తూ ప్రణాళికబద్ధంగా ముందుకు అడుగులు వేస్తున్నట్లు జి. వి. రావు పేర్కొన్నారు. "ఆకలి లేని సమాజం" అనే ఆశయ సాధనతో తాను తలపెట్టిన ఈ కార్యక్రమానికి మోడరన్ శ్రేయోభిలాషుల నుండి విశేష స్పందన వస్తుందని జి.వి.రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# నేడు కల్వకుంట్ల కవిత వనపర్తికి రాక

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**- రాష్ట్రవ్యాప్తంగా సమస్యలపై పోరాటం**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 22 (నిజం చెపుతాం)

జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా నేడు వనపర్తి జిల్లాలో పలు సమస్యల మీద పర్యటించనున్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత. అదేవిధంగా జనంతో మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకుంటుంది. మరియు మేధావులతో సమావేశం ఉంటుంది. అదేవిధంగా ప్రభుత్వ హాస్పిటల్స్ కూడా పర్యటిస్తు, విలేకరులతో ఇంటరాక్షన్ సమావేశం కూడా ఉంటుంది.



# ఆంధ్ర ప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలకు నామినేషన్ వేసిన డాక్టర్ నల్లమిల్లి ఆది రెడ్డి

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో )అనపర్తి :కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, అనపర్తి కి చెందిన ఇండియన్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నల్లమిల్లి ఆది రెడ్డి డిసెంబర్ నెలలో జరగబోయే గవర్నమెంట్ అఫ్ ఆంధ్ర ప్రదేశ్ నిర్వహించబోయే ఏపీ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలకు నామినేషన్ ను ఆయుష్ డిపార్ట్మెంట్ కమీషనర్ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలు రిటర్నింగ్ అధికారి సంచాలకులు కే. దినేష్ కుమార్ (ఐఏఎస్) కి శనివారం అందచేయడం జరిగిందని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలు జరగక ఏపీ.పీ.సీ.ఐ రిజిస్ట్రేషన్ మరియు రెన్యువల్ సర్టిఫికెట్స్ సంబంధించి ఫార్మసిస్ట్ లు ఎన్నో సమస్య లు ఎదురుకోవడం జరిగిందని,13 మే 2020 నుండి రాష్ట్ర అధ్యక్షుడిగా ఫార్మసిస్ట్ ల పడుతున్న సమస్యలు పరిష్కరించడానికి ధర్నాలు, ప్రెస్ మీట్ ద్వారా లిఖిత పూర్వకంగా ప్రజా ప్రతినిధులు, ఫార్మసీ కౌన్సిల్, రాజకీయ నాయకులు గవర్నమెంట్ అధికారులు కలెక్టర్ ల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించడం జరిగిందని, విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న ఫార్మసిస్ట్ లు ఉపాధి కొలిపోవడం, ఏళ్ల తరపడి ఫార్మసీ కౌన్సిల్ చుట్టు సర్టిఫికెట్స్ రెన్యువల్ కోసం ప్రతి చిన్న సమస్యలు వాళ్ళ కౌన్సిల్ చుట్టు తిరగడం జరుగుతుందని, మరియు అపుడే ఫార్మసీ విద్యను కంప్లీట్ చేసిన విద్యార్థులకు ట్రైనింగ్ ఇచ్చిన గవర్నమెంట్



ఫార్మసిస్ట్ లకు రెన్యువల్ అవ్వక రిజిస్ట్రేషన్ చెయ్యకపోవడం ఏదొక కారణాలతో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని ఆయన పేర్కొన్నారు. ఇవన్నీ కౌన్సిల్ ఏర్పడిన తర్వాత సమస్యలు పరిష్కరించబడతాయి అని చెప్పడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నల్లమిల్లి ఆది రెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ ప్రతి ఒక్కరు కూడా ఫార్మసీ రంగంలో ఫార్మసిస్టుల సంక్షేమం కొరకు ఫార్మసీ విద్య అభివృద్ధి చెందే విధంగా ఫార్మసిస్టుల హక్కులను కాపాడే నాయకులకు ఓటు వేసి మీ అమూల్యమైన ఓటు హక్కును ఫార్మసీ అభివృద్ధికి సహకరిస్తారని కోరుచున్నానని, మన ఫార్మసిస్ట్ లను గెలిపించుకుంటే ఫార్మసీ కౌన్సిల్ కు శాశ్వత బిల్డింగ్ కి కృషి చేస్తానని ఫార్మాసిస్టులకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తా గతం లో గవర్నమెంట్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘానికి తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ గా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం ప్రజా ప్రతినిధులు అధికారులు దృష్టికి తీసుకెళ్లడం ఔట్సోర్సింగ్ ఉద్యోగుల గురించి పోరాటం చేయడం జరిగిందిని, పి సి పి ఎన్ డి టి యాక్ట్ ద్వారా గర్భిణీ స్త్రీల సమస్యల పరిష్కరించడం కోసం అడ్వైజరీ కమిటీ మెంబర్గా రామచంద్రపురం డివిజన్ కి పనిచేయడం జరిగిందని వివరించారు. రైల్వే పాసింజర్స్ అసోసియేషన్ అనపర్తి శాఖ కార్యదర్శిగా కూడా సేవలు అందచేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# వినూత్నంగా కె.గంగవరం -పాఠశాల సముదాయ కాంప్లెక్స్ సమావేశం





ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కె. గంగవరం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... నవంబర్ 22..నిజం చెపుతాం న్యూస్.. కె.గంగవరం మండలంలో పాఠశాల సముదాయ కాంప్లెక్స్ సమావేశాలు శనివారం వినూత్నంగా నిర్వహించబడ్డాయి. ప్రతి నెలకు భిన్నంగా, ఈసారి మండలంలోని అన్ని సబ్జెక్ట్ ఉపాధ్యాయులను ఒకేచోటకు చేర్చి సమగ్రంగా కాంప్లెక్స్ కార్యక్రమం చేపట్టడం జరిగింది.కె. గంగవరం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల జరిగిన ఈ సమావేశంలో వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులు ఒక్కొక్కరు ఒక్కొక్క మోడల్ లెసన్ బోధించి తమ బోధన నైపుణ్యాలను పంచుకున్నారు. అదేవిధంగా రాబోయే 10వ తరగతి ప్రభుత్వ పరీక్షల పేపర్ ప్యాటర్న్, సబ్జెక్ట్ వైస్ పేపర్ అనాలిసిస్, మరియు రాబోయే నెల కాంప్లెక్స్ నిర్వహణలో అనుసరించాల్సిన మార్గదర్శకాలు పై సవిస్తర చర్చ జరిగింది.ఈ కార్యక్రమం జిల్లా సైన్స్ అధికారి, కె. గంగవరం ప్రధాన ఉపాధ్యాయుడు జీవిస్ సుబ్రహ్మణ్యం మార్గదర్శకత్వంలో,స్టాఫ్ అందరీ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించబడింది.సహిత విద్య సెక్టోరియల్ ఆఫీసర్ ఎంవివి సత్యనారాయణ,మండల విద్యాశాఖ అధికారులు అలజంగి నాగరాజు, చోడిశెట్టి ఆంజనేయులు,సెక్రటరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, కోఆర్డినేటర్లు మాగాపు ప్రదీప్ కుమార్, దాసరి శ్రీనివాసు,సచివాలయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగీతం, రామకృష్ణ, సత్యరామ్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా క్రీడా ప్రాంగణంలో వ్యాయామ ఉపాధ్యాయులకు అవసరమైన తప్పిదాల నివారణ, క్రమబద్ధమైన శిక్షణ విధానాలపై ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ ఉపాధ్యాయులను ఆకట్టుకుంది.కార్యక్రమం యావత్తు ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలను మెరుగుపరిచే దిశగా, పాఠశాలల మధ్య పరస్పర అనుభవాలను పంచుకునే వేదికగా నిలిచిందని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# లేబర్ కోడ్ అమలు నోటిఫికేషన్ రద్దు చేయాలి

**- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్**

**- మహబూబాబాద్ లో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన**

మహబూబాబాద్, 22,నవంబర్, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల నిరసనలను పెడచెవిన పెట్టి విడుదల చేసిన లేబర్ కోడ్ అమలు నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నెహ్రూ సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సంపద సృష్టించే కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు బిజెపి ప్రభుత్వం తహతహలాడుతుందని విమర్శించారు. గత ఐదు సంవత్సరాలుగా కార్మిక వర్గం లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఆందోళనలు నిర్వహిస్తున్న కార్మిక సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా లేబర్ కోడ్ లను అమలు చేయాలని




రూల్స్ నిర్ణయించి నోటిఫికేషన్ విడుదల చేసిందని విమర్శించారు. పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు లాభాలు మరింత దోచి పెట్టే కుట్ర పూరితమైన చర్యగా ఉందని వెంటనే నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న, నాయకులు కోటేశ్వరరావు, శంకర్, బిచ్చా, ఇసూబ్, మంగిలాల్, శ్రీరాములు, షాహిద్, వెంకన్న, యాకన్న, వీరన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం



తల్లాడ నవంబర్ 2(నిజం చెప్తాం) ఈరోజు తల్లాడ మండలం వెంకన్నపేట గ్రామంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో పాల్గొన్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షులు డాక్టర్ చిన్న యేసు మరియు ఎంపీ హెచ్ఏ బి ఆదిలక్ష్మి అంగనవాడి టీచర్ ఎం రాధా ఆశ వర్కర్ ఎస్ స్వరూప సుమలత కృష్ణవేణి తదితరులు పాల్గొనడం జరిగినది యొక్క కార్యక్రమము శీతాకాలం సమయం చేత వ్యాధి నిరోధక టీకాలు పిల్లలకు తప్పనిసరిగా వేయాలి అని అదేవిధంగా ప్రతిరోజు ప్రతి గ్రామము ప్రతి వీధి ఆశ వర్కర్లు ప్రజల పట్ల అప్రమత్తంగా ఉండాలి అదేవిధంగా డాక్టర్స్ అందుబాటులో ఉండే విధంగా ప్రయత్నించాలి అదేవిధంగా అంగన్వాడీ టీచర్స్ శీతాకాలం చేత స్కూల్ ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలి చిన్నపిల్లల చేత భోజన విషయంలో చాలా జాగ్రత్తగా తీసుకోవాలి గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రత్త తీసుకోవాలి బాలింతల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి సీజనల్ వ్యాధులు టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ తదితరుల వ్యాధుల నుండి సరైన తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

# చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ పౌండేషన్ తెలంగాణ స్టేట్ టీం

తల్లాడ నవంబర్ 22 (నిజం చెప్తాం) ఈరోజు తెలంగాణ స్టేట్ వరంగల్ జిల్లా మరియు హన్మకొండ జిల్లా శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జిల్లా సాయికుమార్ కాకతీయ మెడికల్ కాలేజీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమేష్ వారి చేతుల మీదుగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగినది అదేవిధంగా వరంగల్ జిల్లా ప్రెసిడెంట్గా జి మహేష్ కు



జడ్జి చేతుల మీదుగా కార్డు ఇవ్వడం జరిగినది ది అదేవిధంగా చట్టాలపై హక్కులపై చెప్పే విధంగా అవకాశం ఇవ్వండి అని అడగగా వెంటనే అవకాశం ఇచ్చినటువంటి వారికి కృతజ్ఞతలు అదేవిధంగా కాకతీయ యూనివర్సిటీ కాలేజీ ఇంటర్నల్ ల్ కంప్లైంట్ కమిటీ ఫామ్స్ ఇవ్వమని అడగగా వెంటనే స్పందించి కమిటీ ఫామ్ చేసినటువంటి రమేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు హ్యూమన్ రైట్స్ పౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షులు

# సహకార సొసైటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశా

**- తొర్రూర్ పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు**

తొర్రూరు నవంబర్ 22 (నిజం చెప్పుతాం)తొర్రూర్ సొసైటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు అన్నారు శనివారం కోర్టు తీర్పు అనంతరం బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూతొర్రూర్ సహకార సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని గతంలో సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించినప్పుడు సొసైటీలో రెండు కుర్చీలు తప్ప ఏమీ లేకుండా ఉన్న సొసైటీని నేడు నూతన బిల్డింగ్ తో పాటు గోదాం మరియు వ్యాపార కోసం ఫర్టిలైజర్ షాపును నిర్వహిస్తూ రైతులకు రెండు కొనుగోలు సెంటర్లు ఉన్న సొసైటీకి నేడు 25 కొనుగోలు సెంటర్లు ఉండే విధంగా కృషిచేసి రైతులకు ఎలాంటి లాభం లేకుండా యూరియా బస్తాలు 266 రూపాయలకే యూరియా బస్టాండ్ అందిస్తూ రైతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని



పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు అన్నారు. తొర్రూర్ సొసైటీలో ఎలాంటి అవినీతి జరగలేదని జరిగినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సొసైటీ చైర్మన్ హరి ప్రసాదరావును డైరెక్టర్లు శాలువాతో సత్కరించి స్వీట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో సీఈఓ వెలుగు మురళి, డైరెక్టర్లు జనార్దన్ రాజు, టికు నాయక్, మెరుగు ప్రకాష్, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్

తొర్రూరు నవంబర్ 22 (నిజం చెప్పుతాం) తొర్రూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్ ఆరవ వార్డుకు చెందిన డాకూరి మరియమ్మ అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించగా వార్త తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ డాకూరి మరియమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు వారికి వారి కుటుంబ



సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు మంగళపల్లి మల్లయ్య రాయిశెట్టి ఉపేందర్ ఎర్ర రాజు కుటుంబ సభ్యులు డాకూరు వీరస్వామి డాకురు ఎలమంద డాకూరి రాజు డాకురు లక్ష్మి డాకూరి సుగుణ కూతుళ్లు తదితరులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# భట్టి గారు నా భూమిని కాపాడండి..

**- పట్టా ఉన్న నా భూమిని కొంతమంది ఆక్రమించుకోవాలని చూస్తున్నారు..**

**- డిప్యూటీ సీఎం కు మొరపెట్టుకున్న జానకిపురం గ్రామానికి చెందిన బల్లెపోగు నరసమ్మ..**

**- వెంటనే అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.**

బోనకల్ నవంబర్ 22 నిజం చెపుతాం బోనకల్ మండలం జానకిపురం గ్రామానికి చెందిన బల్లెపోగు నరసమ్మ %ఖ/శీ% నాగేశ్వరరావు కి చెందిన భూమిని కొంత మంది ఆక్రమించాలని చూస్తున్న వైనం వివరాల లోకి వెళ్తే పెద్ద బీరవల్లి రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 382, 383, 384 లో ఎకరం 20 కుంటల భూమి ఉందని దీనికి సంబంధించిన అన్ని ప్రభుత్వ డాక్యుమెంట్స్ తెలంగాణ పాస్ బుక్ ఉన్నాయి . అయితే జానకిపురం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు నా భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆవేదన చెందుతూ బోనకల్లు మండలంలో ఇందిర డైరీ శంకుస్థాపన కు వచ్చిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ని కలిసి బట్టి గారు నా భూమిని కాపాడండి అంటూ వేడుకొంది. వెంటనే డిప్యూటీ సీఎం భట్టి స్పందించి అధికారులను ఆదేశించారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నరసమ్మకు న్యాయం చేయాలని అక్కడున్న రెవిన్యూ అధికారులకు ఆదేశించారు.



# గ్రేస్ మిషన్ స్కూల్‌లో బాల్య వివాహాల పై అవేర్నెస్ ప్రోగ్రామ్





**- గౌట్ ఇంటర్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సత్య ప్రకాష్ ఇంచార్జ్ సురేష్**
**- గ్రేస్ మిషన్ స్కూల్ ప్రిన్సిపల్ మల్లేశ్వరరావు**
**- ఎయిడ్ సంస్థ ప్రతినిధి నాగుల జ్యోతి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సత్యనారాయణ నవంబర్ 22 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: బాల్య వివాహాల నిర్మూలన మన అందరి బాధ్యత అని, సమాజాన్ని బాల్య వివాహాల రహితంగా తీర్చి దిద్దుట మన అందరి బాధ్యత అని స్థానిక గ్రేస్ మిషన్ స్కూల్ లో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యం లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేస్ క్యాంపస్ ఇంచార్జి పుల్లారావు మాట్లాడుతూ బాల్య వివాహాల ను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని , బాల్య వివాహాలు నివారించడం మన అందరి బాధ్యత అని ప్రజలలో చైతన్యం కలిగించాలని దానికి విద్యార్థిని విద్యార్థులు కూడా పాలుపంచుకోవాలని సూచించారు. ఆడ పిల్లలకు చిన్న వయసులో పెళ్ళిళ్లు చేసి వారి యొక్క అభివృద్ధిని వారి యొక్క విద్యా హక్కును కాలరయడం క్షమించరాని నేరం అని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఆడ పిల్లల భద్రత సమాజంలో అందరి బాధ్యత అని సమాజంలో అమ్మాయి లకు కూడా సమాన హక్కులు ఉన్నాయని వాటిని హరించే వారిపై చర్యలు తీసుకోవాలని, బాల్య వివాహాలపై సమాచారం అందించాలీ అంటే 1098 చైల్డ్ లైన్ నెంబర్ కు సమాచారం అందించాలనీ సూచించారు. మరియు రేపటి పౌరులు గా సమాజంలో బాల్య వివాహాల నిర్మూలన మీ అందరి బాధ్యత అని వాటిపై తల్లి తండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రేస్ సెక్రటరీ జెట్టి స్వామి మాట్లాడుతూ విద్యార్థులు బాల్య వివాహాల నిర్మూలనలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమ ప్రచారం లో ఎయిడ్ సంస్థ ప్రతినిధి నాగుల జ్యోతి విద్యార్థిని విద్యార్థుల తో బాల్య వివాహాల నిర్మూలన పై ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమన్ని విజయవంతంగా నిర్వహించిన గ్రేస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌట్ ఇంటర్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సత్య ప్రకాష్ ఇంచార్జ్ సురేష్ మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తడి నేలల జాబితాను సిద్ధం చేయాలి.



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్22 ( నిజం చెపుతాం) నారాయణ పేట జిల్లాలో చిత్తడి నేలల ( వెట్ ల్యాండ్స్) జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో చిత్తడి నేలల (సంరక్షణ, నిర్వహణ) నియమాలు, 2017 ప్రకారం తడి భూముల నోటిఫికేషన్ – రాష్ట్ర ఉత్తర్వులలో చిత్తడి నేలల సర్వే, సరిహద్దులు, నోటిఫికేషన్ కోసం జిల్లా తడి భూముల కమిటీ ఏర్పాటు చేశారు. ఆ కమిటీకి చైర్మన్ గా అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి 3 నెలల్లోపు జిల్లాలోని అన్ని చిత్తడి నేలల జాబితాను సిద్ధం చేయాలని, 6 నెలల్లోపు తెలియజేయవలసిన చిత్తడి నేలల జాబితాను సిద్ధం చేయాలని ఆమె తెలిపారు. ఈ నిబంధనల ప్రకారం నియంత్రణ కోసం, వాటి సంక్షిప్త పత్రాల ఆధారంగా గుర్తించబడిన చిత్తడి నేలలను సిఫార్సు చేయాలన్నారు. ఒక సంవత్సరం లోపు అన్ని చిత్తడి నేలల సమగ్ర డిజిటల్ జాబితాను సిద్ధం చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే నోటిఫైడ్ చిత్తడి నేలలు వాటి ప్రభావ జోన్లలో నియంత్రించాల్సిన, అనుమతించాల్సిన కార్యకలాపాల సమగ్ర జాబితాను అభివృద్ధి చేయాలని చెప్పారు. నిషేధిత కార్యకలాపాల జాబితాకు ఏవైనా చేర్పులు ఉంటే సిఫార్సు చేయాలన్నారు. నోటిఫై చేయబడిన ప్రతి తడి భూములకు సమగ్ర నిర్వహణ ప్రణాళికను సమీక్షించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. చిత్తడి నేలలు (సంరక్షణ, నిర్వహణ) నియమాలు, 2017 ప్రకారం నిర్దేశించిన విధంగా తడి భూముల నోటిఫికేషన్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి జిల్లాలో ఒక జిల్లా తడి భూముల కమిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ హైదరాబాద్ ప్రధాన అటవీ సంరక్షణాధికారి అభ్యర్థన మేరకు నారాయణ పేట జిల్లా చిత్తడి నేలల కమిటిని ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. కాగా ఈ కమిటీకి చైర్మన్ గా జిల్లా కలెక్టర్,కన్వీనర్ మెంబర్ గా జిల్లా అటవీ శాఖ అధికారితో పాటు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్లతో కూడిన 7 మంది సంబంధిత శాఖల అధికారుల బృందం కమిటీ ఉండనుంది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా మత్స్యశాఖ అధికారి రహమాన్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారి బ్రహ్మ నంద రెడ్డి పాల్గొన్నారు.

# యూత్ యాంటి డ్రగ్ సోల్జర్స్‌గా పని చేయాలి.





**- డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతోంది.**
**- జిల్లా ఎస్పీ వినీత్ కుమార్.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 22 ( నిజం చెపుతాం)డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తుప్రశ్నార్థకమవుతోందనీ,యువతను డ్రగ్స్ అనే మహమ్మరి నాశనం చేస్తుందనీ....ప్రతి ఒక్క యువత యాంటి డ్రగ్ సోల్జర్ గా పనిచేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్. ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నషా ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజమే మన అందరి లక్ష్యంగా పని చేయాలన్నారు. నార్కోటి డ్రగ్ అనేది ఒక టెర్రరిస్ట్ లాంటిదన్నారు. డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతోందనీ ఈ సమస్యను నిర్మూలించేందుకు ప్రతి పౌరుడు, ప్రతి తల్లిదండ్రులు, ప్రతి ఉపాధ్యాయుడు, ప్రతి యువకుడు ముందుకు రావాలన్నారు.ఎవరైనా గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగం చేస్తూ కనిపించినట్లయితే 1908 టోల్ ఫ్రీ నంబర్ లేదా డయల్ 100 కు వెంటనే సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ రాజశేఖర్, సీఐ శివశంకర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, సునీత, బజరంగ్ దళ్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్, అధ్యక్షులు వడ్ల శ్రవణ్, నగర అధ్యక్షుడు మురళి బట్టడ్, నరేష్, వెంకటరమణ వెంకటేష్, ఆకాష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక



పెన్ పహాడ్, నవంబర్ 22 (న్యూస్ చెప్తాం న్యూస్) మండల పరిధిలోని గాజుల మల్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీలు ఎన్నికైనట్లు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకూరి అంజయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు దేవి రెడ్డి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈనెల 26 నుంచి 28 వరకు పెద్దపల్లి జిల్లా ధర్మపురం మండలం నంది మేడారం గ్రామం లో జరుగుతున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా రాష్ట్రస్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాజుల మల్కాపురం విద్యార్థులు ఎం నందిని,ఎన్ నిఖిల్, ప్రతినిత్యం వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఉపాధ్యాయ బృందం వీరిని అభినందించారు.

# విద్యార్థులు ఉన్నత విద్యానభ్యసిస్తూనే సమాజంలో ని అసమానతలపై కొట్లాడాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 22 ( నిజం చెపుతాం)ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యూ) నారాయణ పేట్ జిల్లా మూడవ మహాసభల సందర్భంగా స్థానిక మెట్రో పంక్షన్ హాల్ నందు జిల్లా అధ్యక్షులు ఎస్. సాయి కుమార్ అధ్యక్షతన జరిగిన విద్యార్థి బహిరంగ సభకు ముఖ్య వక్తగా హాజరైన గుమ్మడి నర్సయ్య గారు విద్యార్థులు తమ చదువు తో పాటు సమాజం లోని అనేక అంతరాలపై విద్యార్థులు కొట్లాడాలని తలకిందులుగా ఉన్న సమాజాన్ని సరి చేయాలనీ విద్యార్థుల కు పిలుపునిచ్చారు. నేడు దేశంలో ఎలాంటి సామాజిక సమస్య లు ఉన్నాయి వాటిని ఎలా పరిష్కరించుకోవాలి అని ఆలోచించాలి. మన ప్రజాస్వామ్య దేశంలో మీరు ఉన్నత ఉద్యోగాలు సంపాదిస్తూనే మన పాలకులు ఎలా పాలన కొనసాగిస్తున్నారు అది ఎవరికి ఉపయోగం గా ఉన్నది అని చూడాలి. మన దేశంలో విద్యను, వైద్యాన్ని ఇలా ప్రతి రంగాన్ని పాలకులు ప్రయివేట్ కు అప్పచెపుతున్నారు ఇలా చేస్తే మన లాంటి పేద మధ్యతరగతి విద్యార్థుల కు విద్యా అందకుండా పోతుంది ఫలితంగా మనం ఇంకా వెనకపడి పోతాం ఇది తప్పు అని ప్రతి విద్యార్థి నినదించాలి. విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతూనే మీ తల్లి దండ్రులు ఎదుర్కొంటున్న అనేక అంశాలపై గిట్టుబాటు ధరలు కావొచ్చు, స్త్రీ పురుష అసమానతలు కావొచ్చు, కుల మత తారతమ్యాలు కావొచ్చు ఇలా అనేక అంశాలపై అలోచించి పరిస్కారం చూపాలి. మీ పోరాటాలకు మేము నిరంతరం తోడుగా ఉంటామని ముందుకెళ్లాలని అన్నారు.ముఖ్య వక్తలుగా హాజరైన ఎం. హన్మేష్ మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఏళ్ళు దాటినా కూడా ఇంకా మాకు నాన్యమైన ఉచిత విద్యా కావాలని నిన్నదిస్తున్నాం అంటే ఈ పాలకులకు మన పై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతున్నది. ఈ మహాసభ లో పి డి ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్. ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ నాగేష్, ప్రముఖ న్యాయవాది ఎం. కాళేశ్వర్. పి డి ఎస్ యూ మాజీ రాష్ట్ర కార్యదర్శి బోయిన్ పల్లి రాము. మాజీ రాష్ట్ర అధ్యక్షులు పి. రామకృష్ణ. మాస్ లైన్ పార్టీ మక్తల్ డివిజన్ కార్యదర్శి ఏ. సలీమ్, నారాయణ పేట్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్, పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి బి. అజయ్ కుమార్. జిల్లా సహాయ కార్యదర్శి సంధ్య. బి. వెంకటేష్. ఉపాధ్యక్షులు గౌస్. జిల్లా కోశాధికారి బి.మహేష్ తదితరులు ప్రశాంగించారు.

# నారి శక్తి సప్తశక్తి చైతన్యంపై కార్యక్రమం

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 22 ( నిజం చెపుతాం)సరస్వతీ విద్యాపీఠం, హైదరాబాద్ యోజనలో భాగంగా, శ్రీ సరస్వతి శిశు మందిరం ఉన్నత పాఠశాల, నారాయణపేట ఆధ్వర్యంలో “కుటుంబ ప్రబోధన్ %–% భారతీయ దృష్టి” మరియు “నారి శక్తి %–% సప్త శక్తి చైతన్యం” కార్యక్రమాలు ఉన్నత పాఠశాలలోహశ్రీమతి సునీత కలాల్ అధ్యక్షతన నిర్వహించబడ్డాయి.
ప్రధాన వక్తలైన శ్రీమతి శిరీష గారు కుటుంబ విలువలు, బాధ్యత, సంస్కారం దేశ నిర్మాణానికి పునాది అని చెప్పారు. శ్రీమతి ఉమా గారు మహిళలోని సప్త శక్తులు ు కీర్తి, శ్రీ, వాక్కు, స్మృతి, మేధా, ధృతి, క్షమ ు సమాజ పురోగతిని నడిపించే శక్తులని వివరించారు.దేశవ్యాప్తంగా ప్రస్తుతం మహిళా సాధికారత, కుటుంబ బలోపేతం, సాంస్కృతిక పునరుద్ధరణ, మాతృభాష ప్రోత్సాహం, సంస్కార విద్య వంటి అంశాలు ప్రాముఖ్యత సంతరించుకుంటున్న నేపథ్యంలో, ఇలాంటి కార్యక్రమాలు గ్రామ%–%నగరాల స్థాయిలో సామాజిక చైతన్యాన్ని మరింతగా పెంపొందిస్తున్నాయి.అలాగే దేశంలో నూతన విద్యా విధానం (%చీజుూ%), నారీ శక్తి అభివృద్ధి కార్యక్రమాలు, కుటుంబ ఆరోగ్య%–%సంక్షేమంపై జరుగుతున్న చైతన్య కార్యక్రమాలకి అనుగుణంగాహొప్రజల్లో అవగాహన పెంచుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా చిన్నారి విద్యార్థులుచే దేశ నాయకుల వేషధారణ వేయడం జరిగింది.కార్యక్రమంలో 3 నుండి ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లులు, మహిళలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని ఈ రెండు అంశాలపై అర్థవంతమైన చర్చలు జరిపారు. కుటుంబ విలువలు, మహిళా శక్తి, సామాజిక బాధ్యతను బలోపేతం చేయడం ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని పాఠశాల ప్రతినిధులు తెలిపారు.



## నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి





సంగరెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి నవంబర్ 22 నిజం చెపుతాం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని జిల్లా బాలిక ఉన్నత పాఠశాలలో శనివారం రోజు సర్వోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన గ్రంథాలయం మరియు స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసినందున గ్రంథాలయాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులుడాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో సిర్గాపూర్ మండల కేంద్రంలో కూడా ఈ ఫౌండేషన్ సహకారంతో గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పుడు నారాయణఖేడ్ పట్టణంలోని జిల్లా బాలికల ఉన్నత పాఠశాల నందు అనేకమంది విద్యార్థులు చదువుతున్నారని ఈ పాఠశాలకు గ్రంథాలయం అవసరమని సర్వోదయ ఫౌండేషన్ సంస్థకు అడగగానే ఏర్పాటు చేసినందుకు సర్వోదయ ఫౌండేషన్ సంస్థ మేనేజ్మెంట్ సభ్యులందరికీ ఎమ్మెల్యే విద్యార్థుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇలానే మీ సేవలు ప్రతి ఒక్క పేద విద్యార్థులకు పేద ప్రజలకు అందించాలని దానికి మా సహకారం కూడా అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు సుధాకర్ నాయక్ ఐఆర్ఎస్ మరియు సర్వోదయ ఫౌండేషన్ చైర్మన్,జీవుల నాయక్ మాజీ ఎంపీపి,అశోక్ రెడ్డి పిఎసిఎస్ ఛైర్మెన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తక్షణమే నాలుగు లేబర్ కోడ్ లని రద్దు చేయాలి

**టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి**

హుజూర్ నగర్ నవంబర్ 22 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ లో కార్మికులతో మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసిన మోడీ సర్కార్ పెట్టుబడిదారులకి కార్పొరేట్లకు ఊడిగం చేసేలా లేబర్ కోడులను తీసుకువచ్చిందని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ నామని అన్నారు భారతదేశంలో కార్మిక వర్గం సుదీర్ఘకాలం అనేక పోరాటాలు త్యాగాల ద్వారా ఆందోళన ద్వారా పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలగర్భంలో కలిసిపోయి ఐదేళ్లుగా ఈ చట్టాన్ని చేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వం ఇప్పటివరకు కార్మికుల సుధీర్ క పోరాటాలు అనేక ఉద్యమాలు దేశవ్యాప్త సమ్మెలో చేస్తున్న సందర్భంగా వెనకడుగు వేస్తూ వచ్చిందని బీహార్ ఎన్నికల కుటమితో అత్యధిక మెజార్టీతో గెలవడంతో కేంద్రంలో కార్పొరేటర్ అనుకూల విధానాల అమలుచే వేగవంతం దానిలో భాగంగానే జరుగుతుందీని కారణం షాక్ చెప్పి శుక్రవారం కేంద్ర ప్రభుత్వం అమలకు జారీ చేసిందని తక్షణమే ఈ లేబర్ కూడా అమలులోకి వస్తే అని కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది ఏకపక్ష నిర్ణయం. సరైనది కాదని కార్మిక సంఘాలతో చర్చించలేదని కార్మిక వ్యతిరేక యాజమాన్యం అనుకూల కార్మిక కోడ్లను గుడ్డిగా ఏకపక్షంగా అమలు చేయటానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని కార్మికులను స్వతంత్రం వచ్చిన దగ్గరనుంచి ఏ ప్రభుత్వం చేయలేని బిజెపి ప్రభుత్వం పెట్టుబడి దారి చేతుల్లో ఉందని అన్నారు కార్మికులు ఉద్యోగ భద్రత లేదని ఈ కోడు ద్వారా 300 మంది వరకు కార్మికులున్న పరిశ్రమసంస్థల్లో వారు తొలగింపు పై ఎలాంటి నియంత్రలు లేవని ఫలితంగా పర్మిట్ ఉద్యోగాలు కంటే ఒప్పంద కాంట్రాక్టు ఉద్యోగాలు మరింత పెరిగి అవకాశాలు ఉందని ఉద్యోగం నుంచి ఎలాంటి నోట్స్ ఇవ్వకుండా తొలగించే అధికారం యాజమాన్యాల పొందని ఇలాగా అనేక రకాల చూసిన కార్మిక ఉద్యోగులకు నష్టదాయకమ రద్దు చేయాలని రోష పతి డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో వెంకన్న ఆజాద్ శ్రీను రామయ్య తదితరులు పాల్గొన్నారు



# పిఆర్టియు రాష్ట్ర శాఖ ఆడిట్ కమిటీ వైస్ చైర్మన్ గా చల్లా ప్రభాకర్ రెడ్డి నియామకం



నేరేడుచర్ల, నవంబర్ 22/నిజం చెపుతాం న్యూస్: దేశంలోనే అతి పెద్ద ఉపాధ్యాయ సంఘమైన పి ఆర్ టి యు తెలంగాణ శాఖకు గత 29 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందించడం కాకుండా నేరేడుచర్ల మండల శాఖకు అధ్యక్షులుగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి నేడు పి ఆర్ టి యు శాఖ తెలంగాణ రాష్ట్ర ఆడిట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులైన చల్లా ప్రభాకర్ రెడ్డి శనివారం తెలిపారు నేరేడుచర్ల మండల శాఖ పక్షాన అభినందనలు శుభాకాంక్షలుతెలియజేస్తున్నాము.నా నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి పి ఆర్ టి యు తెలంగాణరాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపులగం దామోదర్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు శ్రీ తంగేళ్ల జితేందర్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పి ఆర్ టి యు శాఖ నేరేడుచర్ల మండల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాము.నేరేడుచెర్ల మండల శాఖ అధ్యక్షులు శ్రీ యడవల్లి సత్యనారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు. పీఆర్టీయు సభ్యులు ప్రభాకర్ రెడ్డి అభినందనలు తెలిపారు.

# గ్రామ పంచాయతీల వారిగా రిజర్వేషన్ డ్రా తీయబడును

**- మండల పరిషత్ అధికారి సోమ సుందర్ రెడ్డి.**

నేరేడుచర్ల, నవంబర్ 22/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మండలం గ్రామపంచాయతీ ల రిజర్వేషన్ తేది.23.11.2025 ఉదయం 9.30 నిమిషాలకు మండల పరిషత్తు కార్యాలయము నేరేడుచర్ల సమావేశం మందిరములో అన్ని పార్టీల అధ్యక్ష మరియు కార్యదర్శుల వారి సమక్షంలో గ్రామ పంచాయతీ ల వార్డ్ మెంబెర్స్ 50% మహిళా రిజర్వేషన్ డ్రా తీయబడును. కావున అఖిలపక్ష రాజకీయ నాయకులు అందరూ తప్పకుండా సకలములో హాజరుకాగలరని కోరనైనది... నేరేడుచర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి. సోమ సుందర్ రెడ్డి సమావేశంలో తెలిపారు .

# పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన షికాకోళ్ల శ్రీనివాస్ పద్మ దంపతులు

నేరేడుచర్ల, నవంబర్ 22/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మండల పరిధి ప్రాథమిక పాఠశాలలలో చదువుతున్న పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ దాతలు ఇండ్లూరు వాస్తవ్యులు షికాకోళ్ల శ్రీనివాస్ పద్మ దంపతులు 300 పైన విద్యార్థిని విద్యార్థులకు దుస్తులను ప్రధానోపాధ్యాయులు బట్టు మధు చేతులమీదుగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యార్థులకు శనివారం అందించారు ఈ కార్యక్రమంలో సామాజిక కళాకారులు బాదే నరసయ్య, దప్పు సతీష్ ద్వయం బాలకార్మికవ్యవస్థ,డ్రగ్స్ గంజాయి మత్తు,మాదకద్రవ్యాలనిర్మూలన,సైబర్ క్రైమ్స్, బాల్యవివాహాల,అవగాహనకై ప్రదర్శించిన కళారూపాలు పాటలు విద్యార్థులను అలరించాయి కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం సైదులు ఆర్ శౌరి ఎన్ వెంకటేశ్వర్లు ఎం మాధవి ఎం నాగమణి




భానుమతి అన్నపూర్ణ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వై సత్యనారాయణ రెడ్డి ఆర్ శ్రీనయ్య అక్కయ్య బాబు చందమల్ల వెంకన్న శ్యామ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# తెలంగాణ కార్మిక సమాఖ్య సభను విజయవంతం చేయాలి

నాగారం నవంబర్ 22. నిజం చెపుతాం నవంబర్ 27న హైదరాబాద్ లోని ఇందిర పార్క్ వద్ద కార్మికుల హక్కుల కోసం జరిగే మహా గర్జన సభను విజయవంతం చేయాలని తెలంగాణ కార్మిక సమాఖ్య నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మస్తాన్ పిలుపునిచ్చారు. శనివారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అసంఘటిత సంఘటిత కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు చేసి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అన్ని సామాజిక వర్గాల కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాగర్జన సభను విజయవంతం చేయాలని




కోరారు. ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి యాదగిరి దేవరకొండ మురళి చిప్పలపల్లి నర్సయ్య మల్లెపాక యాకయ్య చిప్పలపల్లి పందు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో నైపుణ్యం సాధించి అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలవాలి

**- సూర్యాపేట జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ బైరెడ్డి వెంకటరెడ్డి**

నాగారం నవంబర్ 22.నిజం చెపుతాం..విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించినట్లైతే భవిష్యత్తు ఉన్నత శిఖరాల వైపు ప్రయాణిస్తుందని సూర్యాపేట జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ బైరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా నాగారం మండలం పసునూరు తెలంగాణ మోడల్ కాలేజ్ మరియు స్కూల్స్ నాడు మేరా యువభారత్ సూర్యాపేట జిల్లా వారి సౌజన్యంతో చత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ ఫోర్స్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి పెడితేనే శారీరక మానసిక దృఢత్వాన్ని పెంపొందించే క్రీడలకు సైతం ప్రత్యేకతను ఇవ్వాలని కోరారు.ఈ క్రీడా కార్యక్రమంలో 350 మంది యువతి యువకులు పాల్గొని పురుషులు కు కబ్బడి, రన్నింగ్, షటిల్, మహిళలకు టగ్ ఆఫ్ వార్ , రన్నింగ్, షటిల్. గెలుపొందిన వారికి ట్రోపి సర్టిఫికెట్ మెడల్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు,ఫిజికల్ డైరెక్టర్ మహేష్ , బాలరాజు,సోమసుందర్, రవి,లింగస్వామి,కృష్ణ,నాగరాజు,సాధన,రాధ,విజయలక్ష్మి,హసీనా, తిరుమలా కళాశాల అధ్యాపక బృందం చత్రపతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నవీన్ కుమార్, శివ, పవన్ నరేష్, శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు




# ఆర్ టి ఈ సవరణ కోరుతూ ఎంపీ డీకే అరుణ కు వినతి పత్రం అందజేత..

శేరిలింగంపల్లి, నవంబర్ 22 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ ఆధ్వర్యంలో రాష్టంలోని ఎంపీ కు డీకే అరుణ కు వినతి పత్రం ద్వారా వివరిస్తూ.. టెట్ నుండి మినహాయింపు ఎన్ సి టి ఈ ఇచ్చిన జీ వో కంటే ముందు అపోయింట్మెంట్ అయిన ఉపాధ్యాయులందరికి ఇవ్వాలని , అందుకోరకు కేంద్ర మానవవనరుల మంత్రితో చర్చించి సుప్రీంకోర్ట్ ఇచ్చిన తీర్పు వల్ల దేశంలోని ఉపాధ్యాయు లందరికి మానసిక క్షోభ కలిగిందని తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కోరడమైనది లేదా విద్యాహక్కు ఆర్ టీ ఈ 2009ను పార్లమెంట్ లో చట్ట సవరణ చేయాలనీ, పార్లమెంట్ సెషన్ ప్రశ్నలు లేవనెత్తాలని పార్లమెంట్ సభ్యుల కు వినతిపత్రం అందజేయడం జరిగింది.అందులో భాగంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి డీకే అరుణ ను జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో కలసి వినతిపత్రం అందజేసిన తపస్ రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హన్మంత్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నావత్ సురేష్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ , వరప్రసాద్ గౌడ్, జిల్లా అధ్యక్షులు బొల్లం సునీల్ కుమార్ , కోట్ల కాశీ రావు , అమరేందర్ రెడ్డి , చలపతి , మన్నెం, అంజనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల హక్కులను రద్దు చేసిన మోడీ సర్కార్

గరిడేపల్లి నవంబర్ 22 (నిజం చెపుతాం) సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కే యాకూబ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెస్ భవనంలో శనివారం రోజు సిఐటియు జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ ఎంతోకాలంగా కార్మికులు పోరాడితేర్చుకున్న 24 లేబర్ కోడ్లను రద్దుచేసి, నాలుగు కోడ్లను ఇచ్చిన బిజెపి నిరసన కార్మిక సంఘాలు ఎన్ని అభ్యర్థనలు చేసిన నిరసనలు చేసిన సార్వత్రిక సమ్మెలు ఎన్నో చేసిన పట్టించుకోని బిజెపి ప్రభుత్వం కేంద్రం నాలుగు లేబర్ కోడ్ తేవడం మూలాన కార్మికులకు ఉద్యోగ భద్రత కరువవుతుందని సమ్మె చేయాలంటే 60 రోజులు ముందుగా నోటీసులు ఇవ్వాలి. మహిళలు అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులు లేబర్ కోడ్ లేవని చిన్నచిన్న సంస్థలతో పని చేసే వారికి సంబంధించి ఎలాంటి భద్రత లేదని అన్నారు వెంటనే నాలుగు లేబర్ కోడ్ రద్దుచేసి కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం కనీస వేతనం 26 వేల




రూపాయలు ఉద్యోగ భద్రత ఇలాంటివి చేపట్టకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన చేయాల్సి వస్తుందని అన్నారు. ఈ నెల 25న సూర్యాపేటలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యం, నర్సిరెడ్డి, త్రిపురం సరిత, వెంకటరమణ, రామారావు, నాయక్, హేమ గాని వెంకన్న, శ్రావణ్, సైదులు తదితరులు పాల్గొనారు.

# పసునూర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులో ప్రథమ స్థానం

నాగారం నవంబర్ 22.నిజం చెపుతాంనాగారం మండల పరిధిలోని పసునూరులో గల తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు నాగారం మండలం పరిధిలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులో మోడల్ స్కూల్ గురుకుల కేజీబీవీ విభాగంలో పసునూరు మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు శనివారం నాడు ప్రకటనలో తెలిపారు ,ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు గగనశ్రీ పదవ తరగతి ,బన్నీ 9వ తరగతి మరియు రేణుక ఎనిమిదవ తరగతి .పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రథమ స్థానం సాధించినందుకు గర్వంగా ఉంది అలాగే ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను జిల్లా స్థాయిలో కూడా ప్రథమ స్థానం రావాలని కోరారు. ప్రథమ స్థానం సాధించిన



విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ సైన్స్ ఉపాధ్యాయులు బాలరాజు కృష్ణ లింగయ్య విజయలక్ష్మి సుమారాణి మరియు ఇతర ఉపాధ్యాయులు అందరూ అభినందించారు

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి





**- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**
**- ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ**
**- బోనకల్ లో ఇందిర మహిళా డెయిరీ ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ, శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం**

బోనకల్,నవంబర్ 22,నిజం చెపుతాం మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి బోనకల్ లో కోటి 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఇందిర మహిళా డెయిరీ ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు బాగు పడతాయని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రత్యేకంగా ఇందిరా మహిళా డెయిరీని ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ప్రతి ఒక్కరికి చీర తప్పకుండా ఇంటికి అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిఆర్డిఓ సన్యాసయ్య, తహసీల్దార్ రమాదేవి .ఎంపీడీఓ రమాదేవి,ఆత్మ కమిటి , చైర్మన్ రమాకోశ్వరరావు ,పడేపల్లి కిషోర్, గాలీ దుర్గారావు ,చేబ్రోలు వెంకటేశ్వర్లు రామ,చిర్ర ఆదిలక్ష్మి యూత్ నాయకులు జనప్రియ కుమార్ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు,ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

# మధిర మండలంలో గంజాయి రవాణా భండారం బట్టబయలు




**-ముగ్గురు యువకుల అరెస్ట్**
**- మల్లారం క్రాస్‌రోడ్డు వద్ద పోలీసులు ఉంచిన తనిఖీలో పట్టుబడి నిందితులు**
**- పరారీలో మరో ముగ్గురు కేసు విచారణ వేగవంతం చేసిన అధికారులు**

మధిర నవంబర్ 22 నిజం చెపుతాం మధిర రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో నిషేధిత ఎండు గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు యువకులను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. శుక్రవారం తేదీ 21.11.2025 న సాయంత్రం మధిర రూరల్ ఎస్ఐ బి. లక్ష్మీ భార్గవి సిబ్బందితో కలిసి మల్లారం క్రాస్‌రోడ్డు, సిరిపురం గ్రామం వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ ఘటన బయటపడింది.సుమారు సాయంత్రం 4.30 గంటల సమయంలో కలకోట గ్రామం వైపు నుండి స్కూటీపై వస్తున్న ముగ్గురు యువకులను ఆపి తనిఖీ చేయగా, టీఎస్ 07 హెచ్ 0914 నెంబర్ గల ఆక్టివా స్కూటీ డిక్కీలో నిషేధిత డ్రగ్ అయిన ఎండు గంజాయి 1.085 కిలోలు దాచిపెట్టినట్లు గుర్తించారు.

## అరెస్టు చేసిన నిందితులు...

యంగల కార్తీక్ (22), కూలీ, కలకోట
తోటపల్లి రాహుల్ (19), ప్రైవేట్ ఉద్యోగం, కలకోట
తోటపల్లి చరణ్ శేఖర్ ఏ ఠాగూర్ (24), కూలీ, కలకోట

అధికారుల సమక్షంలో విచారణ జరపగా, గత కొంతకాలంగా గంజాయి సేవించే అలవాటు ఉందని, ఒడిశాకు చెందిన వ్యక్తి వద్ద నుండి కిలోకు రూ.3,000 చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు ముద్దాయిలు ఒప్పుకున్నారు. కొనుగోలు చేసిన గంజాయిలో కొంత తమ స్నేహితులతో కలిసి సేవించేందుకు, మిగతా భాగాన్ని అమ్మి వచ్చిన డబ్బును మద్యం తాగడానికి ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.

ముగ్గురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి ఎండు గంజాయి 1.085 కిలోలు, ఒక స్కూటీ, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేశారు. ఈ ఘటనపై ఎన్‌డిపిఎస్ చట్టం 1985 ప్రకారం సెక్షన్ 8(సి), 20(బి)(2)(బి), 27(బి) ప్రకారం క్రైం నెంబర్ 170/2025 గా కేసు నమోదు చేశారు.ఈ కేసులో మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని త్వరలో పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు పని చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.తనిఖీ, పట్టివేతలో సీఐ డి. మధు, ఎస్ఐ బి. లక్ష్మీ భార్గవి, కానిస్టేబుళ్లు తీరుపతి రావు, జి. గోపాల్ రావు, నాగరాజు, హోంగార్డు రవి, సర్కిల్ స్టాఫ్ శాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కలాల్ సుభాన్ గౌడ్ అద్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజా...



శేరిలింగంపల్లి, నవంబర్ 22 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మియాపూర్, దీప్తి శ్రీ నగర్, సాలిటైర్ ఎలైట్ అపార్ట్మెంట్ లో అయ్యప్ప మాలధారి కలాల్ సుభాన్ గౌడ్ అద్వర్యంలో అయ్యప్పస్వామి మహా పడి పూజ అంగరంగ వైభవంగా కన్నుల పండుగ లా భక్తుల శరణు గోశలతో స్వామి వారి భక్తి పారవశ్య పాటల తన్మయత్వంతో ఘనముగా జపుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయ లక్ష్మి శుభాన్ గౌడ్ దంపతులు,కుమారులు కన్నె స్వామి అశ్రిత్ గౌడ్, రోహిత్ గౌడ్, బంధువులు శ్రీనివాస్ గౌడ్, శుభాకర్ గౌడ్, తాండ్ర రాంచందర్ గౌడ్, తాండ్ర మహిపాల్ గౌడ్ తధితరులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి వారి మహా పడి పూజా అనంతరం అన్న సమారాధన, స్వాముల కీ భిక్ష కార్యక్రమం అనంతరం తాంబూలం అందించి స్వాముల ఆశీర్వచనాలు పొందారు. పురప్రముఖులు, కాలనీ వాసులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఈ నెల 24న ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి**



మాడ్గుల, నవంబర్ 22(నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 18 ఏళ్ల నిండిన యువతి,మహిళలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మండలంలోని 22వేల పైచిలుకు చేనేత చీరలను సోమవారం మాడ్గుల రైతు వేదికలో పంపిణీ చేయనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కొల్కులపల్లి తాజా మాజీ ఎంపిటిసి బట్టు కిషన్ రెడ్డి చెప్పారు. చీరాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులు,మహిళలు,మాజీ ప్రజా ప్రతినిధులు,యూవజన కాంగ్రెస్ నాయకులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఫార్మసీ పుల్లారెడ్డి కళాశాలలో ఘనంగా జాతీయ ఫార్మసీ వారోత్సవాల ముగింపు కార్యక్రమం...




గండిపేట్, నవంబర్ 22 (నిజం చెపుతాం): ఫార్మసీ రంగంలో మంచి భవిష్యత్తు ఉందని ఇండియన్ ఫార్మాసిటికల్ అసోసియేషన్ (ఏపీఎ) అధ్యక్షుడు డాక్టర్ బి. మాధవ రెడ్డి అన్నారు. మెహిదీపట్నం జీ. పుల్లారెడ్డి ఫార్మసీ కళాశాలలో ఇండియన్ ఫార్మసిటికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఫార్మసీ విద్యాసంస్థల సమన్వయంతో జాతీయ ఫార్మసీ వారోత్సవాలు – 2025 ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లో వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్స్ ను ఏర్పాటు చేస్తున్నామని విద్యార్థులు ఇదొక అవకాశం గా మలుచుకొని తగిన ప్రావీణ్యతలను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ, ఉస్మానియా యూనివర్సిటీ ఫార్మర్ డీన్, ప్రొఫెసర్ అమరేశ్వర్ మాట్లాడుతూ ఫార్మసీరంగంలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు ఉపదేశించారు. గౌరవ అతిథి వైధాత్రు ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. లింగారెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సరైన విధంగా ఉపయోగించుకొని, ఫార్మా రంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించాలని విద్యార్థులకు సూచించారు. ఈ వారోత్సవాల సందర్భంగా వివిధ ఫార్మసీ కళాశాలలో వ్యాసరచన, వకృత్వం, ఫార్మా క్విజ్, స్కిట్, డిబేట్, పెయింటింగ్, షార్ట్ ఫిలిం, డాన్స్, వాలీబాల్ వంటి వివిధ రకాల క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు బహుమతులను సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కె. రాంప్రసాద్ రెడ్డి, సెక్రెటరీ మరియు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వి. ప్రద్యుమ్న, వివిధ కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సవంగా పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ని కలిసిన తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ

**- తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ని కలిసిన తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఎఫ్.ఎస్.ఎల్. నోటిఫికేషన్‌లో మాల 25 కులాలకి జరిగిన నష్టంపై డిజిపికి వినతి.**



సోమాజిగూడ, నవంబర్ 22(నిజం చెప్తాం): తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్ ఆధ్వర్యంలో, గౌరవ చైర్మన్ చెరుకు రామచందర్, గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ బేరా బాలకిషన్, మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ రావు లు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్ రెడ్డి ని కలిసి, రాష్ట్రంలో మాల సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయంపై వినతిపత్రం సమర్పించారు. ప్రధాన అంశాలు ఎస్సీ వర్గీకరణతో నష్టం: రాష్ట్రంలో గత ఆరు నెలలుగా విడుదలైన నోటిఫికేషన్లలో, ముఖ్యంగా తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (%.వ్యా.ఆ.–డీ%) ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (%ఖీంాు%) నోటిఫికేషన్‌లో, మాల 25 కులాలకి అన్యాయం జరిగిందని జేఏసీ నాయకులు డీజీపీ దృష్టికి తీసుకువెళ్లారు. శాస్త్రీయత లోపం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా చేయకపోవడం మరియు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించకపోవడం వలనే మాల సామాజిక వర్గం రిజర్వేషన్లు కోల్పోతున్నారని వారు వివరించారు. జేఏసీ డిమాండ్లు: ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని సవరించాలి. 20 లోపు రెండు రోస్టర్ పాయింట్స్ కేటాయించాలి. రెండు శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతనే ఉద్యోగ నోటిఫికేషన్లు వేయాలి. తెలంగాణ పోలీస్ శాఖలో అంతవరకు నోటిఫికేషన్లను నిలిపివేయాలి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ: మాలలకు జరుగుతున్న నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం కోసమే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేశామని నాయకులు డీజీపీ వివరించారు. డీజీపీ స్పందన: మాల సంఘాల జేఏసీ నాయకుల వినతిపై డీజీపీ బి. శివధర్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# శేర్లింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ కుమారుడు త్వరగా కోలుకోవాలని ప్రత్యేక ప్రార్థనలు

ఏఐఎంఐఎం మెంబర్ మొహమ్మద్ ఐజీరుద్దీన్ ఆధ్వర్యంలో : శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పేట్ మార్తాండ నగర్ శనివారం నవంబర్ 22( నిజం చెపుతాం న్యూస్ ) కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పేట్ శేర్లింగంపల్లి కాన్స్టెన్సీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ కుమారుడు వైభవ్ కృష్ణ కి కారు ప్రమాదంలో గాయాలు అవడం వల్ల నల్లగండ్లలోని సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్లో ప్రథమ చికిత్స అందిస్తున్నారు. వైభవ్ కృష్ణ త్వరగా కోలుకోవాలని మార్తాండ నగర్ లోని మదర్సా హబీబున్నీసా లో ప్రత్యేక ప్రార్థనలు మరియు( దువా ) నిర్వహించి మదర్సా పిల్లలకు పండ్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో మదర్సా ప్రధానోపాధ్యాయులు( మౌలానా )సయ్యద్ సలావుద్దీన్ మహమ్మద్ గౌసుద్దీన్ ఏఐఎంఐఎం మెంబర్ ఆఫ్ తెలంగాణ, మహమ్మద్ ఫిరోజ్, సయ్యద్ నవాజ్ అలీ, షేక్ చాంద్ పాషా, సయ్యద్ అలాద్దీన్, మహమ్మద్ సాబీర్ అహ్మద్, మహమ్మద్ ఇమ్రాన్, జానయ్య,తదితరులు పాల్గొన్నారు



# పుట్టినా అరగంటలోపు నుండి..

**- ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు శ్రేష్టం**
**- కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి విజయలక్ష్మి, డాక్టర్ విష్ణువర్ధన్**

షాద్ నగర్ నవంబర్ 22 (నిజం చెపుతాం )జాతీయ నవజాత శిశువుల సంరక్షణ వారం చివరి శుక్రవారం రోజు రంగారెడ్డి జిల్లా డీఎం అండ్ హెచ్ ఓ కే. లలితాదేవి ఆదేశానుసారం, షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ విష్ణువర్ధన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన షాద్నగర్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి విజయలక్ష్మి నవజాత శిశువుల సంరక్షణ కార్యక్రమంలో తల్లులతో నవజాత శిశువుల సంరక్షణ గురించి తెలియజేశారు. నవజాత శిశువుల సంరక్షణ లో వెచ్చదనం అందించడం, పొడిగా ఉంచడం సున్నితమైన స్పర్శ ఇవ్వడం సరైన నిద్ర పద్ధతులను అనుసరించడం శిశువును శుభ్రంగా ఉంచడం మరియు వారిని సురక్షితంగా ఉంచడం వంటివి ముఖ్యమైన జాగ్రత్తలు వివరించారు. తల్లితండ్రులు తమ బిడ్డతో బంధాన్ని ఏర్పరుచుకోవడానికి మరియు శిశువుకు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సహాయపడడానికి సరైన సంరక్షణ అవసరమని తెలియజేశారు. శిశువుల ఈ చలికాలంలో వెచ్చగా ఉంచాలని మరియు శిశువులకు సరైన దుస్తులు ధరింప చేయాలని, తద్వారా వారికి చలి వేయదని చెప్పారు. సున్నితమైన స్పర్శ శిశువును సున్నితంగా నిమరడం లేదా కంగారు కేర్ ( చర్మంతో చర్మాని అంటిపెట్టుకొని పెట్టుకోవడం) వంటి పద్ధతులు శిశువును ప్రశాంతంగా ఉంచడానికి మరియు వారి హృదయ స్పందన నియంతించడానికి సహాయపడుతారని తెలియచేశారు. శిశువు ఎల్లప్పుడూ వెనక్కి తిరిగి పడుకోబెట్టాలని ముఖ్యంగా నిద్రలో ఉన్నప్పుడు ముఖము మరియు తల తప్పకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఆసుపత్రి సూపరిండెంట్ విష్ణువర్ధన్, సివిల్ సర్జన్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ, డాక్టర్ ఎం విజయకుమార్, డాక్టర్ సెమినా నస్రిన్, డాక్టర్ ఆంజనేయులు మరియు ఆస్పత్రి సిబ్బంది స్టాఫ్ నర్సులు మొదలగున్న వారు పాల్గొన్నారు....



# ఆటో డ్రైవర్లకు యూనిఫామ్లు పంపిణి

**- ఎం ఆర్ వై ఫౌండేషన్.**








శేరిలింగంపల్లి, నవంబర్ 22 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ కమిటీ హాల్ లో అన్నా అంటె నేనున్నా అంటూ, ఎక్కడ సమస్యలు ఉన్న అందుబాటులో ఉంటూ, నిత్యం ప్రజల వెంటనే ప్రజలతో ఉంటూ, తమదైన శైలిలో ఒక పక్క పార్టీ అభివృద్ధికి మరో పక్క ప్రజల సమస్యల పరిష్కరానికి అహర్నిశలు కృషి చేస్తున్నా శేరిలింగంపల్లి గ్రేటర్ హైదరాబాద్ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ యూత్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ఆటో కార్మికులు పడుతున్న ఇబ్బందులు చూసి ఎం ఆర్ వై ఫౌండేషన్ ద్వారా మసీద్ బండ, హెచ్ సి యూ డిపో, డిఎల్ఎఫ్ , ఇన్ఫోసిస్ , ఐఐఐటి ఆటో యూనియన్ డ్రైవర్లకు కాకి చొక్కాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు చొక్కాల పంపిణీ చేయడం ఆనందంగా ఉంది అంటూ ఇలాంటి కార్యక్రమాలు ఎం ఆర్ వై ఫౌండేషన్ ద్వారా మరిన్ని నిర్వహిస్తామని ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్న ఎం ఆర్ వై ఫౌండషన్ మరియు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గచ్చిబౌలి ట్రాఫిక్ ఎస్ ఐ రమేష్ కు శాలువా తో సత్కారించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు, అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆటో యూనియన్ సభ్యులు, ఆటో డ్రైవర్లకు ధన్యవాదాలు తెలియజేసారు..... ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి ట్రాఫిక్ ఎస్ ఐ రమేష్,శేరిలింగంపల్లి ఆటో యూనియన్ సభ్యులు,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది..

# డా. కొప్పుల విజయ్ కుమార్‌కు మరోసారి దక్కిన అరుదైన గౌరవం

**- అమెరికన్ యూనివర్సిటీ ద్వారా " వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ " లో చోటు**




శేర్లింగంపల్లి శనివారం నవంబర్22( నిజం చెపుతాం న్యూస్ )పాండిచ్చేరి సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది డా. కొప్పుల విజయ్ కుమార్ కి రెండవ సారి " వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ " లో చోటు దక్కింది. శనివారం నవంబర్ 22 వ తేది పాండిచ్చేరిలో అమెరికన్ విష్డం పీస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో కాన్వొకేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. కొప్పుల విజయ్ కుమార్ కు " సోషియల్ సర్వీస్ – లీగల్ మేనేజ్మెంట్ సర్వీస్ " అనే రంగం పైన డా. ఎస్. జయ కృష్ణన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పి. ఎఫ్. ఐ, ఎన్. బి. ఎస్. ఎస్ నేషనల్ డిప్యూటీ చైర్మన్, 17 సార్లు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ హోల్డర్, అసోసియేట్ డైరెక్టర్ ఇన్ సిల్వర్ స్క్రీన్ వరల్డ్ రికార్డ్ ట్రైనర్ డా. అరుణ్ చిన్న దురై, చెన్నై హైకోర్టు న్యాయవాది ఏం. ప్రభాకరన్ మరియు అమెరికన్ విష్డం పీస్ యూనివర్సిటీ అధికారులు, ప్రతినిధుల చేతుల మీదుగా ఈ అరుదైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ను అందచేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇంతటి గొప్ప అవార్డులు రావడం అనేది సామాన్యమైన విషయం కాదు, ఎంతో శ్రమ, కృషి, పట్టుదల, ఓపిక, సహనం, కష్టం, భాదలు ఉన్నా ఎన్నో ఒత్తుకొని నిలబడి ఒడి దుడుకులకు భయపడకుండా అహర్నిశలు శ్రమిస్తూ ముందుకు సాగిపోతున్నాను కాబట్టే ఈ అవార్డు దక్కింది అని ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలనుండి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఉచితంగా రక్త ధానం చేయడం, మెగా రక్త ధాన శిభిరాలు ఏర్పాటు చేయడం, ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించడం, అనాధ పిల్లలకు, నిరాశ్రయులకు అన్నదానం చేయడం, ఉచితంగా బట్టలు పంపిణీ చేయడం, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం మరియు ఉచిత న్యాయ సహాయం అందించడం, మానవ హక్కుల పరిరక్షణ కోసం డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయ సాధనలో భారత రాజ్యాంగాన్ని పరిరక్షిస్తూ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఈ అవార్డు రావడానికి కృషి చేసిన అమెరికన్ విష్డం పీస్ యూనివర్సిటీ వారికి, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అయ్యప్ప మహా పడి పూజ భక్తి శ్రద్ధలతో ఘనంగా..

శేరిలింగంపల్లి, నవంబర్ 22 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – అయ్యప్ప ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ యువనేత కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్ష.. అయ్యప్ప స్వామి అనేది నమ్మకం, నియమం, నియంత్రణలకు ప్రతీక. భారతీయ జనతా పార్టీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్.. చందానగర్ పీ.జే.ఆర్ ఎన్క్లేవ్ లోని అపర్ణ గార్డెనియా కాలనీలో శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అయ్యప్ప మహా పడి పూజ ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ధర్మపథంలో నడిచే అయ్యప్ప భక్తులకు ప్రత్యేకమైన ఈ పడి పూజను గురు స్వాములు పురోహితులు వేద మంత్రోచ్చారణ శరణు ఘోషల మధ్య ఆచారప్రకారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన భారతీయ జనతా పార్టీశేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ యువ నాయకులు రవి కుమార్ యాదవ్, భక్తజనుల మధ్య ప్రసంగిస్తూ,అయ్యప్ప స్వామి అనేది నమ్మకం, నియమం, నియంత్రణలకు ప్రతీక. ఆయన ఆశీస్సులు ప్రతి కుటుంబంపై, ప్రతి ఇంటిపై ఎల్లప్పుడూ వర్షించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను, సమాజంలో శాంతి సౌభ్రాత్వత్వం నెలకొని ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని ఆశిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, చందానగర్ డివిజన్ నాయకులు, వివిధ కాలనీల వాసులు, మహిళాలు, ప్రతినిధులు, అయ్యప్ప సేవాసంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కాలనీ కమిటీ సభ్యులు సమన్వయం తో సహకరించి విజయవంతం చేసినందుకు గాను పడిపూజ నిర్వాహకులు కట్ల చంద్రశేఖర్ రెడ్డి, వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు..





# ఆదివారం ఆదివాసి ధర్మ సభ విజయవంతం చేయండి:



నవంబర్ 22 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య పిలుపురాజ్యాంగ విరుద్ధంగా చట్ట విరుద్ధంగా ఎస్టీ జాబితాలో కొనసాగుతున్న లంబాడాలను ఎస్టి జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23,న ఆదివారం రోజు ఉట్నూర్ లోనీ ఎంపీడీవో గ్రౌండ్స్ లో ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీల ధర్మ యుద్ధ భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక సంవత్సరాల నుండి లంబాడ సోదరులు చట్ట విరుద్ధంగా రాజ్యాంగ విరుద్ధంగా ఆదివాసి తెగలకు అందవలసిన రిజర్వేషన్స్ విద్య వైద్యం ఉద్యోగం ఉపాధి అభివృద్ధి సంక్షేమ పథకాలన్నీ అన్ని కూడా లంబాడ సోదరులే అనుభవిస్తూ నేడు ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేస్తూ వస్తున్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆదివాసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా మేము చేస్తున్న ప్రజా పోరాటం న్యాయపోరాటం రాజకీయం పోరాటలకు అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు బుద్ధి జీవులు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు సహాయ సహకారాలు అందించి ఉట్నూర్ లో 23,న జరిగి ఆదివాసీల ధర్మ యుద్ధ భారీ బహిరంగ సభ కు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నాం

# ' త్రిబుల్ ఐటీని సందర్శించిన ఆర్మూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు.'







నవంబర్ 22( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) భవిష్యత్తులో త్రిబుల్ ఐటీలో ప్రవేశాలు పొందగలగాలని విద్యార్థులకు జ్ఞాన తృష్ణ కలిగించడానికి, ప్రత్యక్షంగా విశ్వవిద్యాలయ వాతావరణాలు, వివిధ ప్రక్రియలు, సాంకేతికతలను, బోధన పద్ధతులపై అవగాహన కల్పించడానికి 120 , విద్యార్థినీలు ఐదుగురు టీచర్లతో కూడిన జడ్పీహెచ్ఎస్ ఆర్మూరు బాలికల పాఠశాల బృందం త్రిబుల్ ఐటీ ని సందర్శించింది. ఈ సందర్భంగా ఓ ఎస్ డి ప్రొఫెసర్ ఈ మురళీధర్షన్ మాట్లాడుతూ ఇలాంటి సందర్శనలు విద్యార్థుల్లో సైద్ధాంతిక తరగతి గది అభ్యాసానికి, ఆచరణాత్మక వాస్తవాలకు మధ్య అంతరాన్ని తగ్గించడానికి తోడ్పడతాయని, ఇలాంటి సందర్శనలు విద్యార్థులలో పరిశీలన దృష్టిని, సంభాషణ నైపుణ్యాన్ని, అధ్యయన శీలతను పెంపొందిస్తాయన్నారు. విద్యార్థులు త్రిబుల్ ఐటీ అంతా తిరిగి, తమ తమ సందేహాలను త్రిబుల్ ఐటీ అధ్యాపకుల చేత, ల్యాబ్ స్టాఫ్ చేత నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డా. ఎస్ విటల్, డా. కే మహేష్, ఎస్ శేఖర్, డా. దేవరాజ్, డా.ప్రకాష్, వివిధ విభాగాధిపతులు, ల్యాబ్ స్టాప్ పాల్గొన్నారు.

# భారతీయుల్లో దేశభక్తిని నింపిన గేయం 'వందేమాతరం'

**- సామూహిక గేయాలాపన వేడుకలో పాల్గొన్న బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్**



జన్నారం,నవంబర్ 22,(నిజం చెపుతాం న్యూస్) స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది మంది భారతీయుల్లో 'వందేమాతరం' గేయం దేశభక్తిని నింపిందని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అన్నారు. భారత జాతీయ గేయం వందేమాతరం 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా శనివారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలో సామూహిక వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులతో కలిసి "వందే మాతరం" గేయం సామూహిక గేయాలాపన వేడుకలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. బంకించంద్ర చటర్జీ జ్ఞాపకార్థం,యువతలో దేశభక్తిని పెంపొందించేందుకు వందేమాతర 150 సంవత్సరాల వేడుకలు దేశవ్యాప్తంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వందేమాతర గేయం స్ఫూర్తితో స్వాతంత్ర్యోద్యమం లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ప్లవాకారులు పోరాటంచేశారని పేర్కొన్నారు. పట్టణంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు ముఖ్య అతిథిగా ఎంఈఓ సంధ్య రాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్,జిల్లా నాయకులు నల్ల రవీందర్ రెడ్డి,మాదిరే శ్రీను,మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్,పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్,సీనియర్ నాయకులు కిషన్ రెడ్డి,పడిగేల అశోక్,పోల్సాని అనీల్ రావు,కొండవేణి రమేష్,జెట్టి సురేందర్,దాసరి శ్రీను,రాపెల్లి రవీందర్,ఎనగందుల నారాయణ,బొప్పరపు సత్యవతి,మేకలనరసయ్య,అడిదెల మహేష్,పుప్పాల పవన్,బత్తుల నారాయణ,కాలేరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ల ప్రయోజనాలు కాపాడే నాలుగు లేబర్ కోడ్స్ జీవోలను రద్దు చేయాలి టి యు సి ఐ డిమాండ్







నవంబర్ 22 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా. టి యు సి ఐ. రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజన్న.(టి యు సి ఐ) ఆధ్వర్యంలో జీవో కాపీల దగ్ధం. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా విభజిస్తూ జీవో విడుదల చేయడం జరిగింది. ఈ జీవో ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ జిల్లా కేంద్రంలో టి యు సి ఐ ఆధ్వర్యంలో జీవో ప్రతులను దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా టి యు సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు,కే. రాజన్న మాట్లాడుతూ..... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను సవరణ చేస్తూ, కార్మిక హక్కులను కాలరాసే విధంగా ,కార్మికుల శ్రమలను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టే విధంగా ఉన్నాయని, కార్మికుల ప్రయోజనాలకు ఆటంకంగా ఉన్నాయని, సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు, కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్న చట్టాలే సరియైన పద్ధతిలో అమలు కాకపోవడంతో కార్మికులకు కనీస వేతనాలకు నోచుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఇప్పటికీ కనీస వేతనాలు కార్మికులు పొందుతాలేరని కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ ఐడి కార్డులు కూడా లేని పరిస్థితుల్లో ఉన్నారని వారు తెలిపారు. కావున కార్మికులకు వ్యతిరేకమైన,విడుదల చేసిన జీవో ను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఎం బక్కన్న జిల్లా సహాయ కార్యదర్శి ఎం ఎస్ గంగన్న కోశాధికారి ఎండిగపూర్ టి యు సి ఐ జిల్లా నాయకులు కిరణ్. గంగాధర్. శ్రీనివాస్ .శంకర్ .రమణ. నారాయణ. తదితరులు,పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



లోకేశ్వరం, నవంబర్ 22 (నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామానికి చెందిన ఎల్లాయి దేవా రెడ్డి అనారోగ్య కారణంగా స్వర్గస్తులైనారు విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జీ.విట్టల్ రెడ్డి శనివారం వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట పి ఏ సి ఎస్ చైర్మన్ రత్నాకర్ , వైస్ ప్రెసిడెంట్ గంగాధర్ మాజీ సర్పంచులు ముత్తగౌడ్, శేఖర్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగయ్య, లింగారెడ్డి, భూమన్న, %హావీజ% డైరెక్టర్ అరుణ్ తదితరులు ఉన్నారు.

# భీమన్న గుట్టను పరిరక్షించాలని నిర్మల్ జిల్లాకు చెందిన ముదిరాజ్ నాయకుల వినతి





నవంబర్ 22( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) భీమన్న గుట్ట పరిరక్షణతో పాటు మత్స్యకారుల సేవలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు నిర్మల్ జిల్లా ముదిరాజ్ సంఘం ఇటీవల రెండు ముఖ్య అంశాలతో రాష్ట్ర దృష్టిని ఆకర్షించింది. భీమన్న గుట్ట అన్యాక్రాంతమవుతున్న నేపథ్యంలో, ముదిరాజ్ జిల్లా కోర్ కమిటీ ప్రతినిధులు షామీర్పేట్లోని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ క్యాంపు కార్యాలయంలో కలుసుకుని వినతి పత్రం అందజేశారు. వారు ఎన్నో ఏళ్లుగా భీమన్న గుట్టపై పండ్ల చెట్లను పెంచుతూ జీవనోపాధి పొందుతున్నామని, అదే ప్రదేశంలో ముదిరాజుల ఆరాధ్యదైవమైన భీమన్న దేవుడి గుడి ఉండటం వల్ల ఈ గుట్ట తమ భావోద్వేగాలకు ప్రతీకగా మారిందని వివరించారు. అధికారులకు పలుమార్లు చెప్పినప్పటికీ స్పందన లేకపోవడంతో సమస్యను ఎంపీ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈటల రాజేందర్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి ముదిరాజు, దామోదర్ రాజ నరసింహ, అలాగే జిల్లా కలెక్టర్తో మాట్లాడి భీమన్న గుట్ట పరిరక్షణకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్లోని ఎన్ఐఆర్డీ లో జరిగిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో నిర్మల్ జిల్లాకు చెందిన పాతర్ల హరీష్ ముదిరాజ్ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. చేపల పెంపకం రంగంలో చేసిన సేవలు, మత్స్యకారుల సంక్షేమం కోసం చేసిన కృషిని గుర్తిస్తూ ఈ అవార్డు ప్రదానం చేసినట్లు అధికారులు తెలిపారు. భీమన్న గుట్ట పరిరక్షణ కోసం ముదిరాజ్ సమాజం చేస్తున్న ప్రయత్నాలు, అలాగే మత్స్యకారుల రంగంలో నిర్మల్ జిల్లా ప్రతిభకి రాష్ట్ర స్థాయి గుర్తింపు కలగడం పరంగా కూడా జిల్లా ముదిరాజ్ సమాజానికి గర్వకారణంగా మారింది.

# ఉట్నూర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు!!

**- బీజేపీ,కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 200 మంది చేరిక**

**- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్**



జన్నారం,నవంబర్ 22,(నిజం చెపుతాం న్యూస్)ఖానాపూర్ నియోజకవర్గం ఉట్నూర్ మండలం దంతన్పల్లి,బిర్సాయిపేట్ గ్రామాలకు చెందిన దాదాపు 200 మంది బీజేపీ,కాంగ్రెస్ నాయకులు,మహిళలు,యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ గులాబీ ఖండువ కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ "బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అనేక అభివృద్ధి-సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ పార్టీ సుస్థిర స్థానం సంపాదించుకుందని. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అధికారంలోకి వచ్చి రెండేళ్లయిన కేవలం బీఆర్ఎస్ పార్టీని విమర్శించడం తప్ప అభివృద్ధి చేసింది మాత్రం శూన్యమని ఇకనైన చౌకబారు రాజకీయాలు మానుకొని ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. పార్టీలో చేరిన మహిళలకు,యువకులకు,నాయకులకు,కార్యకర్తలకు హృదయపూర్వక స్వాగతమని భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి కోసం కలిసి కట్టుగా పని చేద్దామని అన్నారు. ఈ చేరికలతో పార్టీ మరింత బలపడుతుందని ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రజా క్షేత్రంలో అహర్నిశలు కృషి చేస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టర్ రాజర్షిషా కు సన్మానం చేసిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



నేరడిగొండ నవంబర్ 22(నిజం న్యూస్, ప్రతినిధి ):ఆదిలాబాద్: జల సంరక్షణలో ఆదర్శంగా నిలిచి ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా జాతీయ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో టిపిసిసి ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటూ జిల్లాకు గౌరవం తీసుకురావడం పట్ల సుగుణక్క హర్షం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలు అమలు చేయాలని, జల సంరక్షణలో జిల్లా దేశానికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సునిల్ జాదవ్,మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్,సంతోష్ జాదవ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తడిసిన వెంకట్ రెడ్డి, మావల మండల మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు గౌతం, ఎస్.కె. అలీమ్, కుదురుపాక సురేష్,వసీం, దత్తు, సముల ఖాన్, అప్సర్ ఖాన్ పాహిమ్ ఖాన్, అప్సర్ ఖాన్, రహిమాన్ ఖాన్, ఫెరోజ్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

# కలమడుగు గ్రామానికి చెందిన పలు కుటుంబాలను పరామర్శించిన భూక్య జాన్సన్ నాయక్!!







జన్నారం,నవంబర్ 22,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలం కలమడుగు గ్రామనికి చెందిన బీఆర్ఎస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ జక్కుల శ్రీను తల్లి మరియు యాదగిరి రాయమల్లు ఇటీవల స్వర్గస్తులవగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఈరోజు కలమడుగు లోని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం కలమడుగు గ్రామ మాజీ సర్పంచ్ జాడి శంకర్ గుండె చికిత్స తీస్కొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరమర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్,మాజీ మండల అధ్యక్షులు సిటిమల భరత్,యూత్ మండల అధ్యక్షులు పేరం శ్రీనివాస్,ఉపాధ్యక్షులు సంతోష్,సీనియర్ నాయకులు ఫజల్ ఖాన్,మాజీ కోఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాణావత్ రాములు నాయక్,మండల నాయకులు సాయిని ప్రసాద్ నేత,వొల్లాల నర్సాగౌడ్,తేజావాత్ భరత్ నాయక్,కానిగంటి దేవయ్య,దుమల్ల ఎల్లయ్య,శ్రీకాంత్,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అవినీతి ఊబిలో పాకిస్థాన్... ఐఎంఎఫ్ తీవ్ర హెచ్చరిక

పాకిస్థాన్లో అవినీతి సంబంధిత మనీ లాండరింగ్ ప్రమాదం అత్యంత తీవ్ర స్థాయిలో ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) హెచ్చరించింది. దేశంలో జవాబుదారీతనం బలహీనంగా ఉండటం, దర్యాప్తు సంస్థల పనిలో తరచూ రాజకీయ జోక్యం జరగడమే ఈ దుస్థితికి ప్రధాన కారణాలని స్పష్టం చేసింది. ఈ మేరకు పాకిస్థాన్ ఆర్థిక మంత్రిత్వ శాఖ నవంబర్ 19న విడుదల చేసిన 'గవర్నెన్స్ అండ్ కరప్షన్ డయాగ్నస్టిక్' నివేదికలో ఐఎంఎఫ్ ఈ కీలక విషయాలను వెల్లడించింది.

# నిర్మల్ జిల్లాలో ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

నవంబర్ 22 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ఈ నెల 23 ఆదివారం జరిగే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు నిర్మల్ జిల్లాలో ఏర్పాట్లు పూర్తి అయినట్లు నిర్మల్ జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న తెలిపారు. జిల్లాలోని 84 ప్రభుత్వ, జడ్పీ పాఠశాలల నుండి 1043 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు.పరీక్ష కోసం ఖానాపూర్‌లో బాలికల పాఠశాల, నిర్మల్‌లో జిమిరాస్పేట్ పాఠశాల, కస్బా పాఠశాల, బైన్సాలో ఆశ్రమ బాలికల పాఠశాల, ప్రభుత్వ బాలుర పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ పరీక్ష ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతుందని చెప్పారు.పరీక్ష రాసే అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రాలకు అరగంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబడదని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్, సెంటర్ లెవెల్ అబ్జర్వర్లు, చీఫ్




సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారులు నియమించబడినట్లు తెలిపారు.పరీక్ష జరుగుతున్న సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండేలా చర్యలు తీసుకున్నామని, జీరోక్స్ సెంటర్లు పూర్తిగా మూసివేయబడతాయని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష కేంద్రాలలో మెడికల్ సిబ్బంది ఉంటారని, పోలీసు ప్రతిష్టంగా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

# జన్నారం మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించిన భూక్య జాన్సన్ నాయక్

జన్నారం,నవంబర్ 22,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ జంగం రవి తండ్రి ఇటీవల స్వర్గస్తులవగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఈరోజు జన్నారంలోని వారి నివాసానికి వెళ్లి వారిని వారి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.అనంతరం మహ్మదాబాద్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామటెంకి శంకర్ కుమారుడు సిధార్థ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో స్వర్గస్తులవగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.వారి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్,మాజీ వైస్ ఎంపీపీ సుతారి వినయ్,మాజీ మండల అధ్యక్షులు సిటిమల భరత్,సీనియర్ నాయకులు ఫజల్ ఖాన్,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు కొండుకూరి ప్రభుదాస్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రాములు నాయక్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొండుకూరి రాజు,మల్లయ్య,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# నర్సంపేట సోషల్ వెల్ఫేర్ బాయ్స్ స్కూల్‌లో డీసీవో అపర్ణ తనిఖీ

నర్సంపేట, 22 నవంబర్ 2025 (నిజం చెపుతాం న్యూస్): నర్సంపేట సోషల్ వెల్ఫేర్ బాయ్స్ స్కూల్‌లో జిల్లా కోఆర్డినేటింగ్ ఆఫీసర్ (%జుఆ%) అపర్ణ శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. స్కూల్ అకడమిక్స్ నుంచి హాస్టల్, మెస్, హెల్త్ %డ% సేఫ్టీ వరకు పలు విభాగాల్లో సమగ్రంగా పరిశీలించారు. అకడమిక్ తనిఖీ టీచర్ల హాజరు రిజిస్టర్ పరిశీలన క్లాస్ వర్క్, హోమ్ వర్క్ రికార్డులు పరిశీలన విద్యార్థుల ప్రగతి స్థితి గురించి అధ్యాపకులతో చర్చ టైమ్‌టేబుల్ ప్రకారం బోధన జరుగుతోందా అనే విషయంపై తనిఖీహాస్టల్ తనిఖీ విద్యార్థుల హాజరు రిజిస్టర్ పరిశీలన బెడ్డింగ్, గదుల పరిశుభ్రతను పరిశీలన తాగునీరు, బాత్‌రూమ్/టాయిలెట్ హైజీన్‌ను సమీక్ష హాస్టల్ సూపరింటెండెంట్ హాజరు వివరాలు పరిశీలన మెస్ తనిఖీ మెస్ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే నిర్ధారణ భోజనం క్వాలిటీ %డ% క్వాంటిటీపై తనిఖీ కిచెన్ పరిశుభ్రత, స్టోర్ రిజిస్టర్ పరిశీలన కుక్స్




హాజరు, గ్యాస్ సేఫ్టీ ప్రమాణాల తనిఖీ హెల్త్ %డ% సేఫ్టీ ఫస్ట్ ఎయిడ్ కిట్ లభ్యత పరిశీలన సిక్నెస్ రిజిస్టర్ వెరిఫికేషన్ తనిఖీ అనంతరం డీసీవో అపర్ణ, పెండింగ్‌లో ఉన్న జీతాలు, బిసీటీ జీతాల సమస్యలను విచారించి, అవి సకాలంలో విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఉద్యోగ మేళాలో 31 మంది ఎంపిక



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)వల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. నవంబర్ 22..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విశేష కృషి చేస్తున్నారు. వారం వారం జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురంలోని ఉపాధి కార్యాలయంలో శనివారం జరిగిన ఉద్యోగ మేళాలో వివిధ కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలలో 31 మంది ఎంపికయ్యారు. లక్సోన్స్ బేబీ వరల్డ్ లో 13 , జస్ట్ డయల్ లో 1, ఎస్బిఐ కార్డ్స్ లో 13 , జెప్టో 4 వెరసి మొత్తం 31 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారందరూ హైదరాబాద్ లో విధులు నిర్వహిస్తారని కంపెనీల ప్రతినిధులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం మరియు ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ కుమార్ తెలిపారు. జాబ్ మేళాలు ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పన ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీల ప్రతినిధులు, తదితరులు హాజరై ఉద్యోగానికి ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగం పొందిన వారు మంత్రి వాసంశెట్టి సుభాష్, వాసంశెట్టి సత్యం, ఉపాధి బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకుంటాం

**-జిల్లా కలెక్టర్**

వలిగొండ నవంబర్ 22 (నిజం చెపుతాం) ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్య%శీ% సరఫరాకు లారీలు పంపించకుంటే కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదుచేసి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం ఆయన స్థానిక వ్యవసాయ మార్కెట్ లోనీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్నీ, మండలంలోని సంగెం, సుంకిశాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు సరిపడ లారీలు పంపించాలని, లారీలు పంపకుండా అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని కాంట్రాక్టర్లపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఎంత ధాన్యం నిల్వ ఉందని



అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం నాణ్యత పరిశీలించడానికి వ్యవసాయ అధికారులు వస్తున్నారా అని అడిగారు. కొనుగోలు అయిన ధాన్యం వివరాలు ట్యాబ్ ఎంట్రీ, ధాన్యం లోడు అయిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని తెలిపారు. రైతులకు కొనుగోలు చేసిన 48 గంటలలో డబ్బులు ఖాతాలలో జమ అయ్యేటట్లు చూసుకోవాలని అధికారులకు సూచించారు. తుకాలు అయిన ధాన్యం రవాణా చేయడానికి లారీలు సమయానుకూలంగా రావడం లేదని నిర్వాహకులు తెలుపడంతో కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి రోజు సరిపడ లారీలు వెంటనే పంపించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం నిలబడేలా ఇందిరమ్మ చీరలు






**- కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేయడమే ఈ ప్రజా ప్రభుత్వం లక్ష్యం**
**- గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీరుస్తూనే మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాం**
**- సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చినప్పుడు ధనిక రాష్ట్రం, లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని లూటీ చేసి దోచుకున్నారు కేసీఆర్ కుటుంబం**
**- ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

మునుగోడు నవంబర్ 22 (నిజం న్యూస్): మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మహిళల ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం నిలబడేలా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని,కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేయడమే ఈ ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు..గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీరుస్తూనే మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నామనిలక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోచుకుంది అందుకే ఇప్పుడు ఈ పరిస్థితి దాపురించిందన్నారు.మహిళలకు ఇచ్చిన మాట తప్పారని కేటీఆర్ హరీష్ రావు అంటున్నారని, మాట తప్పడానికి కారణం ఎవరు ఈ రాష్ట్రం అప్పుల పాలవడానికి కారణం ఎవరు మొదట మీరు చెప్పండని ప్రశ్నించారు..రిటైర్మెంట్ అయిన ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన బకాయిలు, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు మీరు అధికారం లో ఉన్నప్పుడు చేసిన పాపాలకు ఈరోజు మేము అనుభవిస్తున్నామన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర మొత్తం మీద చిన్నచిన్న కాంట్రాక్టర్లు ఇవ్వాల్సిన బిల్లుల అప్పులు 40 వేల కోట్లని, వీళ్ళు చేసిన అప్పులకు ప్రస్తుతం కాంట్రాక్టర్లకు బిల్లులు రాలేని పరిస్థితి నెలకొందన్నారు..కెసిఆర్ టిఆర్ఎస్ వాళ్ళు చేసిన లూటీ, మోసాలు, అవినీతి అధికార దుర్వినియోగం వల్ల ఈరోజు మనం బాధపడుతున్నప్పటికీ మహిళలు ఎవరు అధైర్య పడవద్దన్నారు.. రాబోయే రోజుల్లో మహిళలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని గతంలో ఉన్న ప్రభుత్వమ్ వంద రూపాయల చీరలు ఇచ్చిందని ఇప్పుడు మహిళలు ఆత్మగౌరవంతో తలెత్తుకుని సంతోషంగా ఉండాలని ఎనిమిది వందల రూపాయల విలువ గల చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు

**మద్యం నియంత్రణ పై మహిళల హర్షం...**

2014 నుండి బెల్ట్ షాపులు గ్రామాలలో విచ్చలవిడిగా తయారయ్యాయని దానికి కారణం కేసీఆర్ అని అన్నారు... మద్యపాన నిషేధానికి నిన్ను వ్యతిరేకం కాదని, కానీ పొద్దంతా మద్యం తాగే విధానానికి వ్యతిరేకం అని మరోసారి స్పష్టం చేశారు.. ఉదయం నుండి సాయంత్రం వరకు పొద్దంతా పనిచేసుకొని సాయంత్రం పూట కొద్దిగా తాగాలే కానీ విచ్చలవిడిగా తాగొద్దని సూచించారు... ఇంటి యజమాని ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని, కుటుంబం ఆరోగ్యం ఉన్నప్పుడే చదువు విషయంలో ఉద్యోగ విషయంలో వ్యాపారం విషయంలో రాణిస్తారని అన్నారు... ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మద్యం నియంత్రణపై మహిళలు చప్పట్లతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ చీరల పంపిణీ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,ఆర్డీవో శ్రీదేవి, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి, ఇంచార్జ్ ఎమ్మార్వో నరేష్, మహిళా సంఘాల గ్రూపు లీడర్లు తదితరులు పాల్గొన్నారు...

# సామ్రాట్ చౌదరికి కీలక హోంశాఖ... నితీశ్ కుమార్‌ను పక్కకు తప్పిస్తున్నారంటున్న విపక్షాలు

**-ముఖ్యమంత్రిని, జేడీయూను అణిచివేసేందుకేనంటున్న విపక్షాలు**
**- రాష్ట్రాన్ని బీజేపీ నియంత్రణలోకి తీసుకుందంటున్న కాంగ్రెస్, ఆర్జేడీ**

బీహార్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ దాదాపు 20 ఏళ్లుగా తన ఆధీనంలో ఉంచుకున్న హోంశాఖను తొలిసారిగా ఉప ముఖ్యమంత్రి, బీజేపీ ఎమ్మెల్యే సామ్రాట్ చౌదరికి కేటాయించారు. ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. హోంశాఖను బీజేపీ నాయకుడికి అప్పగించడంపై ప్రతిపక్ష ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి.నితీశ్ కుమార్ రెండు దశాబ్దాలలో మొదటిసారిగా ఈ కీలక శాఖను మరొకరికి అప్పగించడం గమనార్హం. హోంశాఖ బీజేపీ నాయకుడి చేతికి వెళ్లడంతో, కేంద్రంలోని బీజేపీ రాష్ట్ర వ్యవహారాలను మరింతగా నియంత్రిస్తుందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.సామ్రాట్ చౌదరికి హోంశాఖ అప్పగించడం సమంజసమైన నిర్ణయమని, ఆయన సమర్థుడని జేడీయూ నేత, మంత్రి అశోక్ చౌదరి అన్నారు. ఆయన వివిధ మంత్రిత్వ శాఖలను సమన్వయం చేసుకుని ముందుకు సాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. నితీశ్ కుమార్ ఎంతో ఆలోచించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు.ముఖ్యమంత్రిని అణిచివేసేందుకే...ప్రతిపక్ష కూటమి మహాఘట్‌బంధన్‌లోని పార్టీలు మాత్రం ఈ నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. సామ్రాట్ చౌదరికి హోంశాఖ ఇవ్వడం వెనుక జేడీయూను బలహీనపరచడం, ముఖ్యమంత్రిని అణిచివేయడం బీజేపీ లక్ష్యమని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. సామ్రాట్ చౌదరికి కీలక శాఖను అప్పగించడమంటే నితీశ్ కుమార్‌ను క్రమంగా పక్కకు తప్పించడమేనని విపక్షాలు విమర్శిస్తున్నాయి.ఆర్జేడీ అధికార ప్రతినిధి మృత్యుంజయ్ తివారీ మాట్లాడుతూ, బీజేపీ నితీశ్ కుమార్‌ను కేవలం ముఖ్యమంత్రి కుర్చీలో మాత్రమే కూర్చుండబెట్టిందని, వాస్తవానికి పాలనను వారే చేస్తున్నారని ఆరోపించారు. హోంశాఖను సామ్రాట్ చౌదరికి అప్పగించడం ద్వారా ఇది స్పష్టమైందని ఆయన అన్నారు. నితీశ్ జేడీయూ స్థానం ఇప్పుడు ప్రమాదంలో ఉందని, ఆయన పార్టీ కూడా పతనం అంచున ఉందని ఆయన హెచ్చరించారు.నితీశ్ కుమార్‌ను ఆయన సొంత ప్రభుత్వంలోనే పక్కకు నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ అధికార ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుత్ ఆరోపించారు. తాజా చర్యల ద్వారా బీజేపీ బీహార్ మంత్రివర్గాన్ని తన నియంత్రణలోకి తీసుకుందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, బీహార్‌లో బీజేపీ చేతికి హోంశాఖ రావడంతో ఉత్తరప్రదేశ్ తరహా పాలనను కొందరు ఆశిస్తున్నారు.

# పంచాయతీ ఎన్నికలకు లైన్ క్లియర్..

**- గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వ జీవో**
**- 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు ఖరారు**
**- రొటేషన్ పద్ధతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లు**
**- 100 శాతం ఎస్టీ జనాభా ఉన్న గ్రామాల్లో అన్ని స్థానాలు వారికే**




రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ల విధివిధానాలను ఖరారు చేస్తూ కీలకమైన జీవోను విడుదల చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఉండేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ప్రభుత్వం జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లను రొటేషన్ పద్ధతిలో అమలు చేయనున్నారు. ఈ పద్ధతి ద్వారా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని అధికారులకు సూచించింది.ఈ జీవోలో గిరిజన గ్రామాలకు సంబంధించి ఒక ప్రత్యేక నిబంధనను చేర్చింది. వంద శాతం ఎస్టీ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలు అన్నీ ఎస్టీలకే కేటాయించబడతాయని స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులతో పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఘట్టం పూర్తికావడంతో త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి.